RNI NO. TELTEL/2022/83470 ● manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



## మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

2లో



## భవానీపూర్‌లో మమత నామినేషన్

2లో

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :203 | గురువారం 09 ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in



## విద్యాభివృద్ధికి 3 కంపెనీల నుంచి

# రూ.110 కోట్లు

ఖర్చుగా కాదు... భాగస్వామ్యంగా చూడండి....

ప్రాధాన్య రంగాలను మీరే ఎంచుకోండి...

అవసరమైన సహకారం మేం అందిస్తాం...

సిఎస్ఆర్ నిధులపై పెనీల ప్రతినిధులతో .రేవంత్ రెడ్డి

హైదరాబాద్:సమాజాభివృద్ధికి చేసేది ఖర్చుగా కాకుండా భాగస్వామ్యంగా చూడాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సీఎస్ఆర్ నిధులకు సంబంధించి వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కంపెనీలు సీఎస్ఆర్‌కు చేస్తున్న వ్యయం వందకు వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. తమ ప్రభుత్వం విద్యా, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తుందని తెలియజేశారు. కంపెనీలు వీటితో పాటు తమకు ఇష్టమైన ఏ రంగాన్నైనా ఎంచుకొని సీఎస్ఆర్ నిధులు వినియోగించాలని సూచించారు. ప్రభుత్వంతో పాటు కంపెనీలు కలిపి చేసే వ్యయంతో తెలంగాణ విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యం ఉన్న వారిగా తీర్చిదిద్ది భవిష్యత్ అవకాశాలను వారు అందిపుచ్చుకునేలా తయారు చేయగలమని సీఎం అన్నారు. విద్యపై పెట్టే వ్యయాన్ని తాము భవిష్యత్ తరాలపై పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థుల సంఖ్యలో హైదరాబాద్ నగరంలోనే 44 శాతం ఉన్నారని.. వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. కంపెనీలు స్థానికంగా ఉన్న అన్ని మౌలిక వసతులను వినియోగించు కుంటున్నందున తమ సీఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని అదే ప్రాంత అభివృద్ధికి కేటాయించాలన్నారు.



# రూ.41,533.81 కోట్లు కేటాయింపు

కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు


ఖరీఫ్ సీజన్ కోసం న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ

జైపూర్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం

న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారంనాడు జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 5 కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఖరీఫ్ సీజన్ కోసం న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,533.81 కోట్లు కేటాయించారు. ఇది 2025 ఖరీఫ్ సీజన్‌లో బడ్జెటరీ కేటాయింపుల కంటే రూ.4,313 కోట్ల రూపాయలు అధికం. 2025 ఖరీఫ్ బడ్జెట్ రూ.37,216.15 కోట్లుగా ఉంది. కాగా, జైపూర్ మెట్రో ఫేజ్-2కు కేంద్ర క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. రూ.13,038 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపడతారు. ప్రహ్లాద్‌పుర నుంచి తోడి-మోడ్ వరకూ 36 స్టేషన్లను కలుపుతూ 41 కిలోమీటర్ల పొడవైన నార్త్-సౌత్ కారిడార్‌గా దీన్ని నిర్మించనున్నారు. కేంద్ర, రాజస్థాన్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌గా రాజస్థాన్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ దీనిని చేపడుతుంది. రాజస్థాన్‌లో హెచ్‌పీసీఎల్ రిఫైనరీ కోసం రూ.79,459 కోట్లను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని కమ్లే, క్రా దాది-కురుంగ్ కుమే జిల్లాల్లో రూ.26,069.50 కోట్లతో 1720 మెగావాట్ల ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు 96 నెలల్లో పూర్తవుతుందని అంచనా వేశారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజావ్ జిల్లాలో 1200 మెగావాట్ల కళాయి-2 హైడ్రో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.14,105.83 కోట్లు కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది.

## యధాతథంగా కీలక వడ్డీరేట్లు

### ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రా



ముంబై:కీలక వడ్డీ రేట్లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరుసగా రెండోసారి కూడా యధాతథంగా ఉంచింది. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తాజాగా వెల్లడించారు. ఈసారి కూడా రెపో రెటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నామని ప్రకటించారు. దేశ ఆర్థిక వృద్ధిపై ఆశావహ అంచనాలు వెల్లడించిన ఆర్బీఐ గవర్నర్, అంతర్జాతీయ పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్బీఐ రెపో రేట్లను ఆర్బీఐ యధాతథంగా ఉంచడం వరుసగా ఇది రెండోసారి. గత ఫిబ్రవరిలో జరిగిన సమీక్షలో కూడా వడ్డీ రేట్లలో ఆర్బీఐ ఎలాంటి మార్పులూ చేయలేదు. కాగా, అంతర్జాతీయ పరిస్థితులపై ఆర్బీఐ గవర్నర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పలు సవాళ్లు ఎదురవుతున్నాయని, వృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి వృద్ధి రేటు 6.9 శాతంగా నమోదు కావొచ్చని అంచనా వేశారు

ప్రపంచవ్యాప్తంగా చమురు ధరల్లో పెరుగుదల ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపించవచ్చని ఆర్బీఐ గవర్నర్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రిటైల్ ద్రవ్యోల్బణం 4.6 శాతంగా ఉండొచ్చన్నారు. అలాగే ఏప్రిల్ 3వ తేదీ నాటికి భారత ఫారెక్స్ నిల్వలు 696.1 బిలియన్ డాలర్లు అని పేర్కొన్నారు. మరోవైపు దేశీయ వినియోగం బలంగా ఉందని, పెట్టుబడులు పెరుగుతున్నాయని తెలిపారు.

## ఎక్కడ ఎన్నికలు జరిగినా

# తెలంగాణయే ఏటీఎం



2లో..

ఢిల్లీకి గులాంగిరీ చేస్తోన్న రేవంత్ ప్రభుత్వం

కొత్త పార్టీతో సామాన్యులకు అండగా నిలుస్తాం

కాంగ్రెస్ అవినీతిపై ఇక నిరంతరంగా నిలదీస్తాం

ఏప్రిల్ 25 చరిత్రను మార్చే రోజు అవుతుంది

జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు

## కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో

# ప్రభుత్వ నిర్లక్ష్యం



హైదరాబాద్: కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఈ మేరకు ఆయన బుధవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. 'ప్రాజెక్టుల్లోని భారీ మోటార్లను నిబంధనలకు విరుద్ధంగా పదేపదే ఆన్, ఆఫ్ చేస్తూ అశాస్త్రీయంగా నిర్వహిస్తున్నారు. పంపులు, మోటార్లు పాడుచేసి ఆ నెపాన్ని గత భారాస ప్రభుత్వంపై నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. మోటార్లను ఇష్టానుసారంగా ఆన్, ఆఫ్ చేయడం ఇంజనీరింగ్ నిబంధనలకు విరుద్ధం. ఇలా చేయడం ద్వారా వైబ్రేషన్స్ వచ్చి పంపులు, ఇంపెల్లర్స్, మోటార్లు పాడయ్యే ప్రమాదముంది. రూ.వేల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టులను ఇలా నిర్లక్ష్యంగా వాడటం శోచనీయం. రాజకీయాల కోసం ప్రాజెక్టులతో చెలగాటమాడొద్దు. లక్షల మంది రైతులకు జీవనాడి అయిన ప్రాజెక్టులో నిర్వహణలో నిర్లక్ష్యం తగదు. తక్షణమే ఈ పద్ధతికి స్వస్తి పలకాలి' అని హరీశ్‌రావు లేఖలో పేర్కొన్నారు.

## పారిశ్రామికాభివృద్ధిని అడ్డుకునేలా భారాస

# రాజకీయాలు తగవు



హైదరాబాద్: రైతుల దీక్షకు సంఘీభావం పేరిట పారిశ్రామికాభివృద్ధిని అడ్డుకునేలా రాజకీయాలు చేయడం భారాస నేతలకు తగదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హితవు పలికారు. వికారాబాద్ జిల్లాలో జరుగుతున్న భూ సేకరణపై ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు, పనిగట్టుకుని ప్రభుత్వంపై బురద చల్లేందుకే 'రాజకీయ యాత్ర'లు చేస్తున్నారని బుధవారం ఆయనొక ప్రకటనలో మండిపడ్డారు. 'తెలంగాణను 'గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ డెస్టినేషన్'గా మార్చేందుకు మేం అహర్నిశలు కృషి చేస్తుంటే.. పెట్టుబడులు రాకుండా, యువతకు ఉపాధి దక్కకుండా అసత్యాలను ప్రచారం చేస్తూ పారిశ్రామికాభివృద్ధిని అడ్డుకుంటున్నారు. చందనవెల్లి, సీతారాంపూర్ తదితర ఇండస్ట్రియల్ పార్కుల్లో కొత్త యూనిట్లకు కేటాయించేందుకు భూములు అందుబాటులో లేవు. ఇలాంటి తరుణంలోనే కొత్త పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన ల్యాండ్ బ్యాంక్‌ను అందుబాటులోకి తేవాలని నిర్ణయించాం. పారిశ్రామికాభివృద్ధిని అన్ని ప్రాంతాలకు విస్తరించాలనే లక్ష్యంతో అన్ని రంగాల్లో వెనుకబడిన వికారాబాద్ జిల్లా పరిధిలోని కొడంగల్, పరిగి తదితర ప్రాంతాలను ఎంపిక చేశాం. భూముల్ని కోల్పోయిన వారికిచ్చే నష్ట పరిహారం విషయంలో భారాస నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవం. మీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకోవడమే ఎజెండాగా సాగుతున్న భారాస కుట్రలో భాగస్వామ్యం కావొద్దు' అని స్థానికులకు మంత్రి శ్రీధర్‌బాబు విజ్ఞప్తి చేశారు.



2లో..

## కోర్టు తీర్పు వచ్చే వరకు

# ఆగలేరా

అప్పుడే వెళ్లి రైతులను వేధించాలా

హైడ్రా తీరుపై మండిపడ్డ మందకృష్ణ మాదిగ



2లో..

## ఐదు రాష్ట్రాల ఎన్నికల తరవాత

# ఫోకస్

ప్రధాని మోడీ ఏం ఆలోచిస్తారో ఎవ్వరికి తెలియదు

నితిన్ నబీని అధ్యక్షుడిని చేస్తారని ఎవ్వరూ ఊహించలేదు

మీడియాతో బిజెపి ఎంపి లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు

## మంత్రులపై బురదజల్లడమే

# బిఆర్ఎస్ పని

వారికున్న బురదను మాకు అంటించాలని యత్నం

నాదర్ గుల్, వట్టినాగులపల్లి భూములపై నిందలు

హరీష్‌కు వాటా దక్కక పోవడంతో ఇప్పుడు విమర్శలా


మండిపడ్డ మంత్రి పొంగులేటి



2లో..

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై

# ఉత్కంఠ



2లో..

విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం

తీర్పును 22కు వాయిదా వేసిన హైకోర్టు



## ఉమ్మడి నిజామాబాద్‌లో పులి సంచారం

ఆందోళనకు గురవుతున్న సమీప గ్రామాల జనం

2లో..

# ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణయే ఏటీఎం



హైదరాబాద్:దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చినా సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్‌లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్‌రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని.. లేదంటే తన కుర్చీకి ఎక్కడ ఎసరు వస్తుందోనని భయపడుతున్నారని సెటైర్లు గుప్పించారు. బుధవారం తెలంగాణ జాగృతిలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు చేరారు. కండువా కప్పి జాగృతిలోకి కవిత ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. రాసి పెట్టుకోండి.. తెలంగాణ భవిష్యత్, చరిత్రను మార్చే రోజు ఏప్రిల్ 25 అవుతోందని కవిత ఉద్ఘాటించారు. కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను ఈ గడ్డకు పరిచయం చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం, పోరాడుతాం, పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. పప్పన్నం తింటాం, ప్రజల మధ్యలో ఉంటామని.. వారితోనే కలిసి పనిచేస్తామని మాటిచ్చారు. సామాన్యులతో, సామాన్యుల కోసం, సామాన్యులే ఉండేలా రాజకీయం తెస్తామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజల సమస్యలను ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ప్రజల సమస్యల గురించి ప్రశ్నించేవారు అంటే ప్రతినోట జాగృతియే అనే మాట వస్తోందని చెప్పారు. ప్రజల సమస్యల గురించి కాంగ్రెస్ హై కమాండ్‌ని పైసలు అడిగితే నో రాహుల్ జీ అని రేవంత్‌రెడ్డికి సమాధానం చెబుతున్నారని అన్నారు. కానీ కేరళ ఎన్నికల కోసం ఎంత ఖర్చయినా పెడుతున్నారని విమర్శించారు. అప్పర్ తుంగభద్రకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇస్తే రేవంత్‌రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. జాతీయ హోదా కారణంగా తుంగభద్రకు నీళ్లు రాక నష్టపోయేది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలేనని.. కానీ ఈ విషయంలో రేవంత్‌రెడ్డి ఎందుకు మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని నిలదీశారు. అటు కాంగ్రెస్‌ను, ఇటు బీజేపీని మెయింటెయిన్ చేస్తూ ప్రజలను మాత్రం మోసం చేస్తున్నారని ఆగ్రహించారు. తెలంగాణ జాగృతి తరపున వచ్చే పార్టీ.. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని భరోసా కల్పించారు. అంతర్జాతీయ స్థాయిలో నిపుణులతో సమావేశమై ప్రజల కోసం అద్భుతమైన అజెండా రూపొందిస్తున్నానని చెప్పుకొచ్చారు. కొత్త తరహా రాజకీయాలు, ప్రజల కోసం మంచి చేసే రాజకీయాలు ఎలా ఉంటాయో చూపిస్తామని కవిత పేర్కొన్నారు.

## మంత్రులపై బురదజల్లడమే బిఆర్ఎస్ పని

హైదరాబాద్: నాదర్‌గుల్ భూముల విషయంలో భారత రాష్ట్ర సమితి నేత హరీశ్ రావు దుష్ప్రచారం చేస్తున్నారని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సర్వే నంబర్ 613లోని భూములను 2014లో మూడు సంస్థలకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసిందని తెలిపారు. భూముల మ్యుటేషన్ జరిగిన 2016లోనూ వారి ప్రభుత్వమే ఉందన్నారు. 2014, 2016లో జరిగిన రిజిస్ట్రేషన్లతో ఈ ప్రభుత్వానికి ఏం సంబంధమని ప్రశ్నించారు. హరీశ్ రావు చెబుతున్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభించారు. భూములు పొందిన వారు నాలా కన్వర్షన్ ఇవ్వట్లేదని 2022లోనే సుప్రీంకోర్టుకు వెళ్లారు. వాళ్లు కోర్టుకు వెళ్తే బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. అవి ప్రభుత్వ భూములు అని చెప్పి మేం కౌంటర్ వేశాం అని అన్నారు.. ఆనాడు వాటాల ఒప్పందం చేసుకుని భూములు కట్టబెట్టి ఇవాళ మా మీద నిందలు వేస్తున్నారు. నాదర్ గుల్ భూముల్లో వాటా రాకపోవడంతో హరీశ్ రావు ఇవాళ తెరపైకి తెచ్చారని మండిపడ్డారు. ప్రొహిబిటెడ్ భూముల్లో ఈ ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయలేదు. హరీశ్ రావు చెబుతున్న కంపెనీల్లో నా కుటుంబ సభ్యులెవరూ లేరు. నా కుటుంబ సభ్యులు ఉన్నారని నిరూపించాలని సవాల్ చేస్తున్నా. వట్టి నాగులపల్లి భూముల్లోనూ హరీశ్ రావు పూర్తిగా దుష్ప్రచారం చేస్తున్నారు. కుటుంబ సభ్యుల వివాదాన్ని కూడా ఈ ప్రభుత్వానికి అంటగట్టారని మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేయడమే బీఆర్ఎస్ నేతలు పనిగా పెట్టుకున్నారంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిలో అవకతవకలని ఉప ముఖ్యమంత్రిపై తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. సన్న బియ్యం పట్ల ప్రజల్లో వచ్చిన ఆదరణ జీర్ణించుకోలేక పౌర సరఫరాలో అవినీతి అంటూ మంత్రి ఉత్తమ్ పై మరో పుకారు పుట్టించారని అన్నారు. లిక్కర్ బాటిల్స్ కి వేసే స్టిక్కర్ల విషయంలో, టెండర్ల విషయంలో అవకతవకలు అంటూ లిక్కర్ విషయంలో ఎక్సయిజ్ శాఖ మంత్రి జూపల్లి మీద కూడా అదే రకంగా నిందలు వేశారని మండిపడ్డారు. దేశంలో కొన్ని రాష్ట్రాల్లో చేపట్టే హ్యామ్ సిస్టంలో రోడ్ల నిర్మాణం చేపడితే... బీఆర్ఎస్ ఉనికికి ప్రమాదం వస్తుందని.. మంత్రి కోమటిరెడ్డిపై తప్పుడు ప్రచారం చేశారని.. క్రషర్లు అంటూ తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని పొంగులేటి అన్నారు. ఇలా ప్రతి మంత్రి మీద తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల మీద ఉన్న బురదను ప్రభుత్వం మీద చల్లితే..వారు శుభ్రంగా ఉంటామని భ్రమలలో బతుకుతూ అసత్యాలని నిజాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు.

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కమిషన్ ఏర్పాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పును ఈ నెల 22కు వాయిదా వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణల్లో అవకతవకలపై విచారణ నిమిత్తం ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్‌లపై ఇప్పటికే కోర్టు వాదనలు విన్నది. బుధవారం తీర్పు వెలువరించాల్సి ఉండగా.. తీర్పును వాయిదా వేసింది. జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ ప్రభుత్వం 2024 మార్చి 14న జీవో 6ను జారీ చేసింది. దీన్ని సవాలు చేస్తూ భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్, ఐఏఎస్ మాజీ అధికారి ఎస్.కె.జోషిలు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణలో జరిగిన అవకతవకలపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెల్లుబాటుపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. అయితే, ఈ వ్యవహారంపై తీర్పును ధర్మాసనం ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది. కాళేశ్వరం అవకతవకలపై విచారణ కోసం 2024 మార్చి 14వ తేదీన ప్రభుత్వం జీవో నంబర్ 6ను జారీ చేస్తూ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. ఈ జీవోను సవాల్ చేస్తూ రాష్ట్రంలోని పలువురు కీలక నేతలు, అధికారులు హైకోర్టును ఆశ్రయించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చేపట్టిన విచారణ ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని పిటిషనర్లు పేర్కొన్నారు. తమపై అభియోగాలు మోపే ముందు, తమ వాదనలను కమిషన్ పరిగణనలోకి తీసుకోలేదని ఆరోపించారు. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా విచారణ సాగుతోందని వారు కోర్టుకు విన్నవించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా,

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలను వెలికితీసేందుకే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. కమిషన్ తన నివేదికను అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగానే సిద్ధం చేసిందని కోర్టుకు తెలిపింది. విచారణలో భాగంగా పిటిషనర్లందరికీ నోటీసులు ఇచ్చి, నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్తున్నామని, కాబట్టి ఈ పిటిషన్లను కొట్టివేయాలని ప్రభుత్వం కోరింది. చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని బెంచ్ ఇరుపక్షాల వాదనలను సుదీర్ఘంగా విన్న తర్వాత, నేడు వెలువరించాల్సిన తీర్పును ఈ నెల 22వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

## ఉమ్మడి నిజామాబాద్‌లో పులి సంచారం

**ఆందోళనకు గురవుతున్న సమీప గ్రామాల జనం**

నిజామాబాద్: కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల మధ్య పెద్దపులి సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. మాచారెడ్డి అటవీ ప్రాంతంలో పులి ఉందన్న సమాచారం స్థానిక గ్రామాల ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురి చేస్తోంది. కొన్ని రోజులుగా దోమకొండ, బిక్కనూర్, మాచారెడ్డిలో పులి సంచరిస్తోంది. గేదెలు, ఆవులను మేపేందుకు పశువుల కాపరులు వెళ్లగా.. ఆయా ప్రాంతాల్లో పశువులపై పెద్దపులి ఒక్కసారిగా దాడి చేస్తోంది. ఆహారం కోసం వాటిని చంపేస్తోంది. భయంతో పరుగులు తీసిన పశువుల కాపరులు.. అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన అధికారులు మాచారెడ్డి అటవీ ప్రాంతాన్ని జల్లెడపడుతున్నారు. పులి కోసం ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశారు. నిరంతర నిఘా పెట్టి దాన్ని పట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. కెమెరాలకు చిక్కితే అనంతరం బోను ద్వారా దాన్ని బంధిస్తామని చెబుతున్నారు.

# టిడిపి సమావేశాల నిర్వహణలో నిర్లక్ష్యం



అమరావతి: కొందరు పార్టీ నేతల తీరుపై మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్ర అసమనం వ్యక్తం చేశారు. ఇలా అయితే ఎలా అంటూ ఆగ్రహం కూడా వ్యక్తపరచారు. కేడర్ సమావేశాలు, గ్రీవెన్స్ వరుసగా నాలుగు వారాలు నిర్వహించని పలువురు నాయకులను నారా లోకేశ్ మందలించారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి వరుసగా నాలుగు వారాలు కేడర్ సమావేశాలు, గ్రీవెన్స్ నిర్వహించకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమాలు నిర్వహించకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకోవాలని పార్టీ కార్యాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నారా లోకేశ్ బుధవారం టీడీపీ నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆ పార్టీ నేతలపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు వారాల నుంచి కేడర్ సమావేశాలు నిర్వహించని పులివెందుల ఇన్‌చార్జ్ బీటెక్ రవి, కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి, నాలుగు వారాల నుంచి గ్రీవెన్స్ నిర్వహించని ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ పట్ల నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు కచ్చితంగా నిర్వహించాలని లోకేశ్ హుకుం జారీ చేశారు. ఇకముందు ఇలానే వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని లోకేశ్ స్పష్టం చేశారు. కష్టపడిన వారిని గుర్తించాలనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. నేతల పనితీరే ఇక్కడి వరకు రావడానికి కారణమని చెప్పారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తే పార్టీ వందేళ్లు ఉంటుందని తెలిపారు. 'మై టీడీపీ యాప్' టాప్ 10 ఫెర్ఫార్మర్స్‌తో మంత్రి లోకేశ్ ఆత్మీయ భేటీ అయ్యారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశర చేశారు. యాప్ సమర్థ వినియోగం పట్ల ఉత్తమ కార్యకర్తలను లోకేశ్ ఘనంగా సత్కరించారు. తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించడమే తమ సిద్ధాంతమని లోకేశ్ అన్నారు. పార్టీకి అండగా నిలిచిన వారిని ఎప్పటికీ విస్మరించేది లేదన్నారు. 'మై టీడీపీ యాప్' టాప్-10 ఫెర్మార్మర్లతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 'మై టీడీపీ యాప్' సమర్థ వినియోగం, పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడంపై మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. మీ పని తీరే ఇక్కడి వరకు రావడానికి కారణమంటూ కొనియాడారు. ఉత్తమ కార్యకర్తలను ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ కోసం మరింతగా కష్టపడాలని, టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని మంత్రి లోకేశ్ భరోసా కల్పించారు.

## 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి

**వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు**



ఏలూరు:పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని 2027 నాటికి పూర్తి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. పెనుమంట్ర మండలం మార్టేరు వ్యవసాయ పరిశోధనా సంస్థలో నిర్వహించిన 'మారుతున్న వాతావరణ పరిస్థితులు - సుస్థిర వరి వ్యవసాయం' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. గత ఐదేళ్లలో గోదావరి జిల్లాల్లో కాలువలో కనీసం మట్టి తీయలేదని అన్నారు. గత ఐదేళ్లలో చేసిన రూ. 12 లక్షల కోట్ల అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నామని చెప్పారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను దాదాపు నెరవేర్చామని, ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, భాజపా రాజ్యసభ ఎంపీ పాకా సత్యనారాయణ, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు పాల్గొన్నారు.

## ఐదు రాష్ట్రాల ఎన్నికల తరవాత ఫోకస్

హైదరాబాద్:ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్ చేస్తామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా ఉన్నా.. రేవంత్ వైపు గాలి వీచిందని తెలిపారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ లక్ష్మణ్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ప్రధాని మోదీ ఏం ఆలోచిస్తారో రెండో వ్యక్తికి కూడా తెలియదన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితీన్ నబీన్‌ను ఎంపిక చేస్తారని ఎవ్వరూ ఊహించలేదని తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ నిలబడడం అంతా ఈజీ కాదని చెప్పారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అడిగే ప్రశ్నలకు ఎవ్వరూ సమాధానం చెప్పడం లేదన్నారు. అయితే కవిత ప్రస్తుతం ప్రస్తావిస్తున్న అంశాలు.. ఆమె బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడే మాట్లాడి ఉంటే బాగుండేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని ఎవరూ ఊహించలేదన్నారు. తెలంగాణ ప్రజలు తెలివైన వారని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు వచ్చినా.. 38 శాతం ఓట్లు ప్రజలు ఇచ్చారని ఎంపీ లక్ష్మణ్ వివరించారు. వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీదే పైచేయి అవుతుందని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు. ఒక ఎన్నిక తీసుకుని ఎప్పుడూ అంచనా వేయడం తప్పు అని అభిప్రాయపడ్డారు. మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లు తరువాత.. మొత్తం వన్ సైడేనని అన్నారు. ఇప్పటికే మహిళా బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయనే విషయం ప్రజల్లోకి వెళ్లిందని తెలిపారు. బట్ట కాల్చి మీద వేస్తే.. ప్రజలు అంత అమాయకులు కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చునని చెప్పారు. తమిళనాడులో టీవీకే పార్టీ అధినేత విజయ్ సమావేశాలకు ప్రజలు భారీగా వస్తున్నారని.. కానీ ఆ పార్టీ జస్ట్ 5 లేదా 6 సీట్ల కంటే ఎక్కువ గెలవదన్నారు. తెలంగాణలో హెట్ స్పీచ్ బిల్లు తెచ్చి పకడ్బందీగా అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించారని ఎంపీ లక్ష్మణ్ గుర్తు చేశారు. ముస్లింలను రెచ్చగొట్టే వ్యాఖ్యలపై సీఎం రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది హేట్ స్పీచ్ కాదా? అని సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు.

# చెత్త పన్ను వేసినా తొలగిన చెత్త

**మరో 50 లక్షల మెట్రిక్ టన్నులు తొలగించాలి**

**మీడియాతో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి**

అమరావతి: చెత్తపైనా పన్ను వేసిన గత వైసీపీ ప్రభుత్వం చెత్తను తొలగించకుండా భారీగా నిల్వలు పెట్టి వెళ్లిందని, మాజీ సీఎం జగన్, వైసీపీపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 153 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించకుండా పెండింగ్‌లో పెట్టినట్లు తెలిపారు. ఇప్పటికే 100 మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించామని... ఇంకా 50 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించాల్సి ఉందని వివరించారు. ఇకపై ఏ రోజు చెత్తను ఆ రోజు ప్రాసెసింగ్ చేసేలా సరికొత్తగా ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు పట్టాభి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 107 మున్సిపాలిటీల్లో రూ.528.65 కోట్ల వ్యయంతో ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని పట్టాభి రాం వెల్లడించారు. 5300 టన్నుల చెత్తను ప్రాసెసింగ్ చేసేలా ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రాసెసింగ్ యూనిట్ల కోసం కేంద్రం రూ.213 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.141 కోట్లు నిధులు కేటాయించినట్లు తెలిపారు. జూన్ నుంచి ప్రాసెసింగ్ యూనిట్లు ప్రారంభించేలా ఒప్పందం చేసుకున్నామన్నారు. చెత్త నుంచి ఆదాయాన్ని కూడా సమకూర్చుకునేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కెమికల్ ఫర్టిలైజర్‌ను తగ్గించి బయో ఫర్టిలైజర్ వాడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పట్టాభి అన్నారు. ప్రాసెసింగ్ యూనిట్ల నుంచి అతి తక్కువ ధరకే బయో ఫర్టిలైజర్లను రైతులకు అందిస్తామని తెలిపారు. బయో ఫర్టిలైజర్ అమ్మకాలలో 10 శాతం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌కు ఆదాయం వస్తుందన్నారు. చెత్త నుంచి రీ సైక్లింగ్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. చెత్త రీ సైక్లింగ్ ద్వారా మున్సిపాలిటీలకు 10 శాతం, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌కు 10 శాతం చొప్పున ఆదాయం వస్తుందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 చోట్ల వేస్ట్ టు ఎనర్జీ ఎ÷-లాంట్లు ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజలంతా తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని కోరారు. పారిశుద్ధ్యంపై పిల్లలకు అవగాహన కల్పించేందుకు 5 వేల పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో అత్యధిక స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు సాధించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెత్త సేకరణను నిరంతర పర్యవేక్షణకు రియల్ టైం డ్యాష్ బోర్డును ఏర్పాటు చేయబోతున్నామని కొమ్మారెడ్డి పట్టాభిరాం పేర్కొన్నారు.

## కోర్టు తీర్పు వచ్చే వరకు ఆగలేరా


సంగారెడ్డి:ఐలాపూర్‌లోని సర్వే నంబర్ -1 నుంచి 220 వరకు గల 1265 ఎకరాల భూమి భూ వివాదంలో పేద రైతులను హైడ్రా ఇబ్బంది పెట్టడం సరికాదని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివాదాస్పద భూములతో సంబంధం లేని రైతులను భయభ్రాంతులకు గురిచేయటం దారుణమని మంద కృష్ణ మాదిగ చెప్పారు. కోర్టు పరిధిలో ఉన్న కేసుల్లో తీర్పు వచ్చేంతవరకు హైడ్రా అధికారులు సంయమనం పాటించాలని సూచించారు. ఈ మేరకు హైడ్రాపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ షాకింగ్ కామెంట్స్ చేశారు. బుధవారం అమీన్ పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలోని వివాదంలో ఉన్న భూముల రైతులను మంద కృష్ణ మాదిగ, హైకోర్టు అడ్వకేట్ ముఖీం పరామర్శించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడారు. కోర్టు పరిధిలో లేని భూములకు సంబంధించిన రైతుల జోలికి హైడ్రా, రెవెన్యూ అధికారులు రావొద్దని కోరారు. రైతులకు ఉన్న లీగల్ హక్కులకు భంగం వాటిల్లితే సహించబోమని హెచ్చరించారు. ఏదైనా కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా దృష్టి పెడితే ఏ సమస్య ఉండదని తెలిపారు. హైడ్రా తన పరిధిలో పనిచేస్తుందా, అతిక్రమిస్తుందా అనే అంశంపై ఒకసారి ముఖ్యమంత్రి పరిశీలించాలని అన్నారు. హైడ్రా పరిధిలో ఉన్న భూ వివాదాలు పరిష్కారానికి ప్రత్యేక కోర్టు అవసరం ఉందని చెప్పుకొచ్చారు. హైడ్రా అనవసర జోక్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని మంద కృష్ణ మాదిగ పేర్కొన్నారు.

## భవానీపూర్ లో మమత నామినేషన్

కోల్‌కతా: పశ్చిమబెంగాల్ లో అసెంబ్లీ ఎన్నికల హడావుడి నెలకొంది. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన సొంత నియోజకవర్గం భవానీపూర్ నుంచి నామినేషన్ దాఖలు చేశారు. తన జీవితంలో అంతా ఇక్కడినుంచే మొదలైందని ఈ సందర్భంగా ఆమె వ్యాఖ్యానించారు. నామినేషన్ వేయడానికి ముందు ఖాళీఘాట్‌లోని నివాసం నుంచి అలీపుర్ సర్వే భవనం వరకు ఆమె రోడ్‌షో నిర్వహించారు. ఈ క్రమంలో ఆమె మద్దతుదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఆమె ఇక్కడ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఆ తర్వాత ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. 'నేను పుట్టింది, పెరిగింది భవానీపుర్‌లోనే. నా జీవితంలో అంతా ఇక్కడినుంచే మొదలైంది' అని వ్యాఖ్యానించారు. మొత్తం 294 స్థానాల్లోనూ టీఎంసీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలను కోరారు. ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (సర్)లో భాగంగా.. పలువురి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడంపై మమత ఆందోళన వ్యక్తంచేశారు. 'ఓటర్ల జాబితా నుంచి అనేకమంది పేర్లను తొలగించడం నాకు చాలా బాధ కలిగిస్తోంది. ఓటరు తుది జాబితా ఇంకా ఎందుకు విడుదల చేయలేదో నాకు అర్థంకావడం లేదు. దీనికి వ్యతిరేకంగా మేం మళ్లీ కోర్టును ఆశ్రయిస్తాం' అని అన్నారు. భవానీపుర్ నుంచి మమత మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. దీదీకి కంచుకోటగా ఉన్న ఈ నియోజకవర్గం నుంచి భాజపా తన అభ్యర్థిగా సువేందు అధికారిని బరిలోకి దింపింది. ఇక, బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23, 29న రెండు విడతలుగా జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు ఉండనుంది.

## మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

**దాదాపు నాలుగు వేల వరకు పెరిగిన తులం ధర**



హైదరాబాద్: యుద్ధానికి తాత్కాలికంగా బ్రేక పడడంతో పసిడి ప్రియులకు షాక్ ఇచ్చే విధంగా బంగారం ధరలు భారీగా పెరిగాయి. మంగళవారం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,49,840 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,37,350 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 1,12,380 దగ్గర ట్రేడ్ అయింది. గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం బుధవారం 24 క్యారెట్లపై 3,980 రూపాయలు.. 22 క్యారెట్లపై 3,650 రూపాయలు.. 18 క్యారెట్లపై 2,990 రూపాయలు పెరిగింది. హైదరాబాద్ మార్కెట్‌లో ఉదయం పది గంటల ప్రాంతంలో బంగారం ధరలు ఇలా ఉన్నాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,53,820 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,41,000 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,15,370 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. ఈ రోజు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. కేజీ వెండిపై పది వేలు పెరిగి 2,65,000 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల వెండిపై వెయ్యి పెరిగి 26,500 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.

# అధిక శబ్దం కలిగించే 72 ద్విచక్ర వాహనాల మాడిఫైడ్ సైలెన్సర్స్ ధ్వంసం

**నల్లగొండ, ఏప్రిల్ 08,మన సాక్షి:**



నల్లగొండ పట్టణంలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం ట్రాఫిక్ నిబంధనల అమలు శబ్ద కాలుష్య, వాయు కాలుష్యం నియంత్రణలో భాగంగా పర్యావరణ రక్షణ కొరకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్, ఆదేశాల మేరకు గత కొన్ని రోజులుగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ, ద్విచక్ర వాహనదారులు మాడిఫైడ్ సైలెన్సర్లు ఉపయోగించి అధిక శబ్దాలతో సౌండ్ పొల్యూషన్ సృష్టిస్తూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో సుమారు 72 ద్విచక్ర వాహనాల మాడిఫైడ్ సైలెన్సర్లను గుర్తించి వాటిని తొలగించి, నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ కూడలి వద్ద అడిషనల్ ఎస్పి రమేష్ గారి ఆధ్వర్యంలో రోడ్ రోలర్ ద్వారా ధ్వంసం చేయడం జరిగిందిఈ సందర్భంగా అడిషనల్ ఎస్పి రమేష్ మాట్లాడుతూ..ద్విచక్ర వాహనదారులు కంపెనీ ద్వారా అందించిన ఒరిజినల్ సైలెన్సర్లను మాత్రమే వినియోగించాలని సూచించారు. సైలెన్సర్లలో అనుమతి లేకుండా మార్పులు చేసి అధిక శబ్దం కలిగించే విధంగా ఉపయోగిస్తే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే తిరిగి మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగించినట్లయితే, అట్టి వాహనదారుల డ్రైవింగ్ లైసెన్సును రద్దు చేసి, వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దం కలిగించే సైలెన్సర్లను వినియోగించే వారిపై జిల్లా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటూ, ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌ను కొనసాగిస్తారని తెలిపారు. జిల్లా ప్రజల సురక్షిత ప్రయాణం, ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. అలాగే ఎవరైనా అధిక శబ్దం కలిగించే మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగిస్తున్నట్లు గమనించినట్లయితే, సమీప పోలీసు అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, 2 టౌన్ సీఐ రాఘవ రావు,ట్రాఫిక్ సిఐ మహాలక్ష్మయ్య,1 టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, 2 టౌన్ ఎస్. ఐ సైదులు,రూరల్ ఎస్.ఐ సైదా బాబు, కనగల్ ఎస్. ఐ రాజీవ్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యం

**నల్లగొండ,ఏప్రిల్ 08,మన సాక్షి:**



అవినీతిని అంతం చేసి కార్పొరేట్ స్థాయిలో ప్రజలకు వైద్యం అందే విధంగా పోరాటం చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు యార శ్రీను పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదుకార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యారా శ్రీను మాట్లాడుతూ అమ్ ఆద్మీ పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు సైనికులు లాగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అవినీతిని అంతం చేయడమే లక్ష్యంగా ఆమ్ ఆద్మీ పార్టీ పోరాటం చేస్తుందని అందుకు నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో ముందుకు సాగాలు ఉన్నారు. జిల్లాలో ఆమ్ ఆఫ్ ది పార్టీ సభ్యత్వాలను పెద్ద ఎత్తున చేర్పించి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో అమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షలు యూసుఫ్,జిల్లా ప్రధాన కార్యదర్శి అద్దంకి రవి, శ్రవణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కిషోర బాలికలశీదరికీ హెచ్ పీవీ వ్యాక్సిన్ వేయించాలి

**నారాయణపేట టౌన్,ఏప్రిల్ 08 మన సాక్షి :**



గర్భాశయ క్యాన్సర్ ను నివారించేందుకు హెచ్ పీ వీ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో హెచ్ పి వి వ్యాక్సిన్, ఆసుపత్రుల నిర్వహణపై వైద్యాధికారులతో పాటు అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 14 ఏళ్లలోపు బాలికలకు గర్భాశయ క్యాన్సర్ ను నివారించేందుకు ప్రభుత్వం హెచ్ పీ వీ వ్యాక్సిన్ వేయడానికి అన్ని చర్యలు తీసుకుంటోందనీ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో వసతి గృహాలులో ఉండే విద్యార్థినులకు ప్రతి 14 ఏళ్ల బాలికలకు హెచ్ పీ వీ వ్యాక్సిన్ వేయించేలా హెచ్ ఎం లు, వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శాఖ పరిధిలో వారి సహకారంతో హెచ్ పీ వీ వ్యాక్సిన్ వేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలకు వచ్చే గర్భాశయ క్యాన్సర్ ఎప్పటికీ రాకుండా ఉండేందుకు 14 -15 సంవత్సరాల కిశోర బాలికలకు హెచ్ పీ వీ వ్యాక్సిన్ ను ఉచితంగా ఇవ్వడం జరుగుతోందని ఆయన తెలిపారు. ఆసుపత్రుల నిర్వహణ పై కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో ఎన్ని కాన్పులు జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లాలోని మక్తల్ మద్దూర్ కోస్గి లో ఆసుపత్రుల సమస్యలు ఉంటే తెలపాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ జయచంద్ర మోహన్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఫణీంద్ర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్,డి సి హెచ్ ఎస్ మల్లికార్జున , మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్ సంపత్ , ఆర్.ఎం.ఓలు వైద్యులు తదితరులు పాల్గొన్నారు..

# ట్రాఫిక్ సమస్యల పై కమిషనర్ ని కలిసిన ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 08,మన సాక్షి:**



శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలు అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాదాపూర్‌లోని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజనను మర్యాదపూ ర్వకంగా కలిశారు సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నియోజకవర్గంలో తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలను ప్రస్తావిస్తూ, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కమిషనర్ జి.సృజనకు వివరించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా ట్రాఫిక్ ఉన్న ప్రాంతంగా మారిందని, కాలనీల్లో నివసిస్తున్న ప్రజలు రోజువారీగా ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్యల పరిష్కారానికి భాగంగా పలు ముఖ్యమైన లింక్ రోడ్ల నిర్మాణాన్ని అత్యవసరంగా చేపట్టాలని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా హైటెక్స్ గౌసియా కేఫ్ నుండి కొత్తగూడ హర్ష టయోటా వరకు 100 ఫీట్ల రోడ్డు అపర్ణా హిల్ పార్క్ నుండి గంగారాం చెరువు సమీపంలోని హనుమాన్ దేవాలయం వద్ద జాతీయ రహదారికి కలిపే లింక్ రోడ్డు ముంబై జాతీయ రహదారి (నహి -65) బీల్ కల్వర్ట్ నాల నుండి శ్రీదేవి థియేటర్ రోడ్డు వరకు లింక్ రోడ్డు ఈ పనులను ప్రథమ ప్రాధాన్యతగా తీసుకొని, అసంపూర్తిగా మిగిలిపోయిన లింక్ రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాలపై కమిషనర్ జి.సృజన సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు.

# అర్ధరాత్రి అక్రమంగా కూల్చివేతలా..!

**గోదావరిఖని,ఏప్రిల్ 08,మన సాక్షి:**



గత రెండు రోజుల క్రితం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సామాన్య కుటుంబం జీవనోపాధికై తమ దగ్గర ఉన్న ఆస్తిపాస్తులు అమ్ముకొని వ్యాపారం చేసుకుంటుంటే అక్రమ కట్టడాలని అధికారులు కూల్చి వేయడం ఏమిటని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వాళ్ల హరీష్ రెడ్డి ప్రశ్నించారు. బాధిత కుటుంబానికి మేమున్నామని అండగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరీష్ రెడ్డి బుధవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నెంబర్ ప్లేట్లు లేని బుల్డోజర్ వ్యవస్థతో రేవంత్ రెడ్డి పేదల ఇండ్లు కూలుస్తున్నారని, రామగుండంలో రాజ్ ఠాకూర్ అక్రమ చట్టం పేరుతో పోలీసులను అడ్డుపెట్టుకొని అర్ధరాత్రి దొంగల్లా నెంబర్ ప్లేట్లు లేని జెసిబి లతో పేద మధ్యతరగతి చిరు వ్యాపారులను రోడ్డున పడేస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్యానికి విలువలు లేకుండా ఒక పక్క రామగుండం నగరం అభివృద్ధి అంటూ కూల్చివేతలకు శ్రీకారం చుట్టి వేలాది మందిని బజారున పడేశాడని, అన్ని విధాలుగా న్యాయ చట్టబద్ధంగా ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మించుకున్న వ్యాపార సముదాయాన్ని కూల్చడానికి మీరు ఎవరని ప్రశ్నించారు. బాధితుల పక్షాన ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా ఉంటామని ప్రజలు కలిసి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యురాలు తస్నీమ్ భాను, బొబ్బిలి సతీష్ యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, అల్లీగణేష్, నడిపెల్లి సాయి, పోయిల రవి, కడమండ శ్రీహరి, కొండా సురేష్, జీనత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందిస్తాం..!

**గోదావరిఖని,ఏప్రిల్ 08,మన సాక్షి:**



ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యక్రమంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని వికలాంగులకు స్కూటీలు, అంగన్వాడీ సిబ్బందికి 5+ మొబైల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా ప్రతి వర్గానికీ సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. వికలాంగులు, మహిళా సిబ్బంది ఆత్మనిర్భరత సాధించేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతి పెల్లి ఎల్లయ్య,, కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థుల డేక్స్ బెంచ్ లు ప్రారంభం



**శివంపేట,ఏప్రిల్ 08,మన సాక్షి:**

మండల కేంద్రమైన శివంపేటలోని హనుమాన్ నగర్ లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సంస్థ వారిచ్చిన ఏర్పాటుచేసిన బెంచ్ లను డెక్స్ లను ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం సమస్త వారు ఇచ్చిన ఇవ్వడం పట్ల ఆమె అభినందించారు. లక్షన్నర విలువైన డెక్స్ బెంచ్ లను ఆ సంస్థను అభినందించారు. ఎంఈఓ బుచ్చ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడం కోసమే సమస్త వారు బెంచ్ లు ఇవ్వడం పట్ల ఆయన సమస్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు ప్రజాప్రతినిధులు నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఐదు మొబైల్స్ అందజేత



**కోటగిరి, ఏప్రిల్ 08,మన సాక్షి:**

ఫోన్లు పోగొట్టుకున్న ఐదుగురు బాధితులకు బుధవారం ఫోన్లను ఎస్ ఐ సునీల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... గడిచిన మూడు నెలల వ్యవధిలో 15 ఫోన్ల ను రికవరీ చేసి బాధితులకు అందజేశామన్నారు. 100 శాతం మొబైల్ ఫోన్ల రికవరీ చేస్తామని అన్నారు. మొబైల్ పోగొట్టుకున్న వ్యక్తులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్లో పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ప్రజలు సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్లు కొనుగోలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, సరైన బిల్లులు లేని అతి తక్కువ ధరలకు విక్రయించే అనుమాన స్పద ఫోన్లను కొనవద్దని సూచించారు.

# రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వారిపై కఠిన చర్యలు



**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 08, మన సాక్షి :**

రాంగ్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్సై కృష్ణ చైతన్య స్పష్టం చేశారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఓల్డ్ బస్టాండ్ పరిసర ప్రాంతంలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భం గా రాంగ్ సైడ్‌లో వాహనాలు నడుపుతున్న పలువురు వాహనదారులను గుర్తించి నిలిపివేసి, వారికి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తనిఖీల్లో, రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంఘించిన వారికి హెచ్చరి కలు జారీ చేయడంతో పాటు, కొంతమందిపై చట్ట పరమైన చర్యలు కూడా తీసుకున్నారు. ఈ సంద ర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య మాట్లాడుతూ రాంగ్ సైడ్ డ్రైవింగ్ వల్ల ప్రమాదా లు జరిగే అవకాశాలు ఎక్కు వగా ఉంటాయని తెలిపారు. చిన్న తప్పిదం కూడా ప్రాణాం తక ప్రమాదాలకు దారితీ స్తుందని పేర్కొన్నారు. ప్రతి వాహనదారు ట్రాఫిక్ నిబం ధనలు తప్పనిసరిగా పాటిం చాలని సూచించారు. ప్రత్యేకంగా యువత నిర్లక్ష్యంగా వాహనాలు నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిస రిగా ఉండాలని సూచించారు.

# ఫలించిన బిఆర్ఎస్ పోరాటం

**తుంగతుర్తి,ఏప్రిల్ 08, మన సాక్షి:**

తుంగతుర్తి మండల పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తాడికొండ సీతయ్యమాట్లాడుతూ. ఎస్సారెస్పీ జలాలు ఈనెల చివరి వరకు ఇచ్చినోటికాడికి వచ్చిన పంటలు కాపాడాలని వివిధ రూపాల్లో చేసిన ఆందోళన ఫలించిందని. అందుకు స్పందించి నీటి విడుదలకు సిద్ధమైన ప్రభుత్వానికి,అధికార్లకు టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు.

# వెలిదండలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**గరిడేపల్లి,ఏప్రిల్ 08,మన సాక్షి:**



గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో,నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నాలమద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో కల్యాణ లక్ష్మి పథకం కింద 20 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది .హుజూర్నగం లోని ఎమ్మెల్యే కార్యాలయంలో,మంత్రి చేతుల మీదుగా ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు నకేరకంటి లింగమ్మ, వానరాశి సైదమ్మ, నిదానం సైదమ్మ, పగడాల అనుపమ, మోటం లక్ష్మమ్మ, లావణ్య, శ్రావణి, చెనగాని స్వప్న, చామకూరి సుజాత, నకిరేకంటి సుజాత, అలౌకిక, వీసాల పూజిత, అనంతు విద్యా, చెనగాని వికిత, గండు రాధిక, మేకల సాధికా, గుండెపురి నవ్య, పెండెం రేణుక, సకినాల ఉమా, గుండెపురి నాగేంద్రలకు చెక్కులు అందించబడ్డాయి. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బెల్లంకొండరఘు, కందుల వినోద్పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ఇలాంటి సంక్షేమ పథకాలు సమాజంలో ఆర్థిక భారం తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బడి

**గుర్రంపోడు, ఏప్రిల్ 08,మన సాక్షి :**



ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని చాటిచెప్పేలా నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం కొప్పోల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వినూత్న అడుగు వేశారు. ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా, గత ఏడాది పాఠశాలలో నిర్వహించిన విద్యా, సాంస్కృతిక కార్యక్రమాల చిత్రాలతో రూపొందించిన పాఠశాల కరపత్రాన్ని బుధవారం తహసీల్దార్ కరుణశ్రీ, మండల విద్యాధికారి నోముల యాదగిరి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడుల్లోనే చేర్పించాలని కోరారు. పాఠశాల ప్రచారానికి మద్దతుగా నిలిచిన శ్రీ ఆంజనేయ ఫర్టిలైజర్ యజమాని కన్నెబోయిన వెంకన్నను హెడ్ మాస్టర్ సునీత ఆధ్వర్యంలో గ్రామస్తులు, ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం

**కోటగిరి, ఏప్రిల్ 08, మన సాక్షి:**



కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇతే చిన్న హన్మాండ్లు (63) వ్యక్తి అదృశ్యమైనట్లు ఎస్సై సునీల్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం కొత్తపల్లి గ్రామానికి చెందిన హన్మాండ్లు 30/3/26 రోజున ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లారని తిరిగి ఇంటికి రాకపోవడంతో బంధువుల చుట్టుపక్క గ్రామాలలో వెతికిన దొరకకపోవడంతో అతని కుమారుడు మారుతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం

**వెల్దండ,ఏప్రిల్ 08,మన సాక్షి:**



వెల్దండ మండలంలోని చౌదర్ పల్లి గ్రామ పంచాయితీలో గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో దొబ్బల లక్ష్మమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ సుంకిరెడ్డి కృష్ణారెడ్డి ఆదివారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ,వారి కుటుంబానికి తన ప్రగాఢ సంతాపం సానుభూతిని తెలుపారు. అనంతరం వారి కుటుంబానికి తన వంతు సహకారంగా రూ. 5000 వేల రూపాయల ఆర్థిక సహాయమును పార్టీ గ్రామ అధ్యక్షులు దొబ్బల వెంకటయ్య ద్వారా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లోడిగ కొండల్ యాదవ్, వార్డు మెంబర్లు
ఈరగళ్ల పుష్పలత, చంద్రశేఖర్ , దుబాసి జంగయ్య, దొబ్బల రమేష్ , విజయ ,శ్రీశైలం మరియు నాయకులు బాలయ్య, శ్రీశైలం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా నిర్వహించాలి

## - మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి




**కనగల్ ఏప్రిల్ 08, మన సాక్షి:**

యాసంగి సీజన్ వరిధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా కనగల్ మండల కేంద్రంతో పాటు జి. యడవల్లి, కురంపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతును కొనుగోలుదారులు లేదా మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎట్టి పరిస్థితులలో కొనుగోలు చేసిన ధాన్యం ఆగడానికి వీలులేదని, కనగల్ లో 6, జి ఎడవల్లిల్లో 8 లారీలు ఏర్పాటు చేయాలన్నారు. ఎండాకాలమైనందున ధాన్యం తేమశాతంలో ఎలాంటి ఇబ్బంది లేదని, అలాగే తాలు, తరుగు సమస్య కూడా లేనందున కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలని, అవసరమైతే రాత్రి సమయంలో లైట్లు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేసి పంపించాలన్నారు. హమాలీల సమస్య లేకుండా చూసుకోవాలని చెప్పారు. ఐకెపి , పిఎసిఎస్ ల ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, నల్గొండ , మిర్యాలగూడ ప్రాంతంలో అత్యధికంగా ధాన్యం వచ్చే ప్రాంతాలలో వీటిని ప్రారంభించినట్లు వెల్లడించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైస్ మిల్లర్లు సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి, పౌరసరఫరాల మంత్రితో మాట్లాడి పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. తమది రైతు ప్రభుత్వమని, రైతు పండించిన సన్న ధాన్యానికి రూ. 500 బోనస్ కూడా ఇవ్వడం జరిగిందని, దొడ్డు ధాన్యం రేటు కూడా పెంచామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతిరోజు ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్, టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. మంత్రి వెంట ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, జిల్లా సహకార అధికారి పత్యానాయక్ ,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## బ్యాంకులు,ఏటిఎంల వద్ద అప్రమత్తంగా ఉండాలి

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 08, మన సాక్షి :**



బ్యాంక్ ల,ఏటిఎంల వద్ద అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట సి ఐ శివ శంకర్ తెలిపారు. నారాయణ పేట జిల్లా కేంద్రం లో బుధవారం పోలీసు అధికారులు బ్యాంకులు, ఏటీఎంల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కస్టమర్లకు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ తనిఖీలు నారాయణపేట సీఐ శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పలు బ్యాంకులను సందర్శించి, అక్కడికి వచ్చే కస్టమర్లతో మాట్లాడి నగదు లావాదేవీల సమయంలో పాటించాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ముఖ్యంగా పెద్ద మొత్తంలో నగదు డ్రా చేసి ఇంటికి తీసుకెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు మాట్లాడుతూ బ్యాంకులు, ఏటీఎంల వద్ద రోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు లావాదేవీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో దొంగలు కస్టమర్లను లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా అధిక మొత్తంలో నగదు డ్రా చేసే వారిని గమనించి, వారి వెంట వెళ్లి మార్గమధ్యలో దొంగతనాలకు పాల్పడే ఘటనలు పెరుగుతున్నాయని హెచ్చరించారు. కస్టమర్లు తప్పనిసరిగా ఈ క్రింది జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఏటీఎం వద్ద అపరిచితులకు కార్డు ఇవ్వకూడదని, ఏటీఎం పిన్ నెంబర్ ఎవరితోనూ పంచుకోకూడదు అపరిచితులు చెప్పే మాటలను నమ్మరాదని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ సేవాదళ్ జనరల్ సెక్రెటరీకి సన్మానం

**వెల్దండ,ఏప్రిల్ 08,మన సాక్షి:**



వెల్దండ మండలంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కానుగుల దశరథం ను కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ వెల్దండ మండల కేంద్రంలో శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశరథం పార్టీలో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, నాయకులు నారాయణ , అల్లం తోట బావి తండా సర్పంచ్ రోజా అరుణ్ నాయక్,బాలస్వామి, జక్కుల రామకోటి, జయరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ సైట్ ఎఫ్ఐఆర్ నమోదు పోలీసులు

**నర్సింహులపేట,ఏప్రిల్ 08,మన సాక్షి:**



ప్రజలకు సత్వర రక్షణ సేవలను అందించడం లో ముందుంటు బాధితుల మెప్పును పొందుతున్నారు .మహబూబాబాద్ జిల్లా నర్సిహులపేట పోలీసులు నర్సింహులపేట మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన దేశాపాక వీరన్న పై అదే గ్రామానికి చెందిన దేశాపాక కుమార్ దాడికి పాల్పడ్డాడు బాధితుని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఇంటికి వెళ్లి ఎఫ్ఐర్ బుధవారం ఇవ్వడం జరిగింది. అలాగే మండలంలోని లాలితండా కు చెందిన విజయ అనే మహిళ పై అదే గ్రామానికి చెందిన కొందరు విజయ ఇంట్లోకి ప్రవేశించి వస్తువులను ధ్వసం చేయడంతో పాటు,దాడి చేశారని సమాచారం అందటంతో తొర్రూర్ సిఐ గణేష్ ఆధ్వర్యంలో సిబ్బంది లాలితండా లోని నేర స్థలాన్ని పరిశీలించి అక్కడే పిర్యాదు స్వీకరించి బాధితుని ఇంటివద్ద ఎఫ్ఐర్ చేసి బాధితురాలికి అందజేశారు. బాధితులకు ఆన్ సైట్ ఎఫ్ఐర్ ద్వారా సత్వర సేవలను అందిస్తున్న నర్సిహులపేట పోలీసులను మండల ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన హృషికేశవరెడ్డి..!

**రామసముద్రం ఏప్రిల్ 08,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా హృషికేశవరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. స్టేషన్ సిబ్బంది ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్సై హృషికేశవరెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తన పరిధిలో శాంతిభద్రతలను కాపాడటమే తన ప్రధాన లక్ష్యమని,అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడి పట్ల గౌరవంగా వ్యవహరిస్తామని, ప్రజలు ఎటువంటి భయం లేకుండా తమ సమస్యలను తమ దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, పిల్లల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, నేరాలు జరగకుండా నివారణ చర్యలను పటిష్టం చేస్తామని పేర్కొన్నారు. స్టేషన్ పరిధిలోని సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సైకి అభినందనలు తెలియజేశారు.

## స్వర్ణ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన ఎంపిడివో

**రామసముద్రం,ఏప్రిల్ 08,మన సాక్షి:**




అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని ఊలపాడు స్వర్ణ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని బుధవారం ఎంపిడివో 1 అన్నపూర్ణ సందర్శించారు. ఈ సందర్బంగా సిబ్బంది హాజరు నమోదు పుస్తకాలను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ అధిక ఉ ష్ణోగ్రతల గ్రామప్రజలు జాగ్రత్త వహించాలన్నారు. వడదెబ్బ నివారణకు త్రాగు నీరు, మజ్జిగ తప్పని సరిగా తీసుకోవాలని రైతులు పొలం దగ్గరకి వెళ్ళేటప్పుడు టవలు తలపై వేసుకోవాలని ఎండ తగలకుండా తగిన వస్త్రాలను తప్పని సరిగా ధరించుకోవాలని, విరోచనాలు, నీరసం, అలసటగా ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్లి వైద్యులను సంప్రదించాలని, ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ సర్వేల ప్రగతి పై పంచాయతీ సెక్రటరీ చైతన్య,సిబ్బంది తో సమీక్షించారు. ఊలపాడు గ్రామ పంచాయతీలో పెండింగ్ లో ఉన్న పన్ను బకాయిలను తక్షణమే వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శి చైతన్య, సిబ్బందిలకు ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ 1అన్నపూర్ణ, పంచాయతీ కార్యదర్శి చైతన్య,స్వర్ణ గ్రామ పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఏర్పాట్లు

**అర్వపల్లి,ఏప్రిల్ 08, మన సాక్షి:**



యాసంగి సీజన్ ప్రారంభం కావడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మండల తాసిల్దార్ భాష పాక శ్రీకాంత్ తెలిపారు. బుధవారం సంఘ బంధం మండల కార్యాలయంలో ఏపిఎం రాంబాబు అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. రైతులకు కావలసిన మౌలిక సదుపాయాల ఏర్పాటుతోపాటు, కొనుగోలు కేంద్రాలకు కావలసిన రక్షణ, వేసవికాలంలో రైతుల కొనుగోలు కేంద్రంలో తీసుకోవలసిన వసతులపై సమీక్షించారు. ఇతర జిల్లాల నుండి పక్క రాష్ట్రాల నుండి సన్నధాన్యం రాకుండా కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని కోరారు. త్వరలోనే మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రాంబాబు, డిప్యూటీ తాసిల్దార్, అశ్విని, ఎస్ఐ సైదులు, సంఘ బంధం అధ్యక్షురాలు ,అన్ని గ్రామాల వీఏవోలు, సిబ్బంది పాల్గొన్నారు

## ఉచిత కంటి వైద్య శిబిరం



**అర్వపల్లి,ఏప్రిల్ 08,మన సాక్షి:**

సూర్యాపేట జిల్లాలోని లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి పరీక్ష కేంద్రం ద్వారా అనేక మందికి కంటిచూపు వస్తుందని జాజిరెడ్డిగూడెం సర్పంచ్ బింగి కృష్ణమూర్తి అన్నారు. బుధవారం జాజిరెడ్డిగూడెం కేంద్రంలో లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలోని 250 మంది గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు , అద్దాలు ఇవ్వడంతో పాటు, ఆపరేషన్ అవసరమైన వారిని సూర్యాపేట లైన్స్ క్లబ్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు .రోగులకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణమూర్తి తో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింగ్ శ్రీనివాస్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిగ నసీర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కృష్ణమూర్తి ఉప సర్పంచ్ రాజు గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ ప్రజలు ,వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**గరిడేపల్లి, ఏప్రిల్ 08, మన సాక్షి:**

గరిడేపల్లి మండలం,కీతవారిగడెం గ్రామాలో సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జుట్టుకొండ సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు సివిల్ సప్లై శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకరించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని,సీఎం సాయనిది చెక్కు నీరు పేదలకు వరం లాంటిదని ఎంతో సహాయపడుతుందని,కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని మాట్లాడారు. బుధవారం కీతవారిగూడెం చెక్కుల పంపిణీ లబ్దిదారులు గుండు వెంకటేశ్వర్లు, 60000 అమర గాని సైదయ్య, 60 వేల రూపాయలు గుండుమట్టమ్మ 32,500, బాదే ధనమ్మ 16,000 గుండు అశోక్, 60000 ముత్తినేని సైదులు 60 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు జుట్టుకొండ సత్యనారాయణ చింతకాయల సైదులు యాదవ్,ముత్తినేని సోమయ్య, జుట్టుకొండ అంజయ్య, పాల్గొన్నారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరికల జోష్

**నర్సింహులపేట,ఏప్రిల్ 08,మన సాక్షి:**



తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశానుసారం ఉమ్మడి వరంగల్ జిల్లా పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ ఆదేశాల మేరకు నర్సింహులపేట మండల అధ్యక్షుడు సాయి కుమార్ అధ్యక్షతన తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి చేరికల జోరు బుధవారం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు ఐలేష్ యాదవ్,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి సంతోష్ హాజరయ్యారు. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో పలువురు తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీని గ్రామస్థాయిలో ఉన్న ప్రజలలోకి చేరేలా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా యువజన అధ్యక్షుడు శరత్ పటేల్, నర్సింహులపేట మండల ప్రధాన కార్యదర్శి కొండ వెంకన్న,మండల యూత్ అధ్యక్షుడు విజయ్, దంతాలపల్లి అధ్యక్షుడు వెంకన్న, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 08, మన సాక్షి :**




ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసులను పోలీసు అధికారులు సీరియస్ గా తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల పేర్లు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో డిఎస్పి నల్లపు లింగయ్య , 2024లో 34, 2025 లో 24 ఈ సంవత్సరం ఇప్పటిదాకా 10 ఎస్సీ ఎస్టీ కేసులు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల లో నమోదు అయ్యాయని, గత నెలలోనే 4 కేసులు నమోదైనట్లు వివరించారు. ఆయా కేసులు ప్రధానంగా భూ వివాదాల పైనే అవుతున్నాయన్నారు. అనంతరం ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ ఫిర్యాదులు వస్తే ఖచ్చితంగా ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేస్తున్నారని తెలిపారు. కానీ గ్రామస్థాయిలోనే ఫిర్యాదులు రాకుండా అక్కడే పరిష్కారం చేసుకుంటున్నట్లు తెలుస్తోందన్నారు. అకౌంట్ డీటైల్స్ లేనందున ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించింది నష్టపరిహారం చెల్లింపు విషయంలో ఆలస్యం జరుగుతోందని సీ సెక్షన్ అధికారిని జయసుధ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ/ ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ ఖలీల్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి,ఏఎస్ డబ్లు ఓ పరమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరే విధానాలను అడ్డుకుందాం..!

**అర్వపల్లి,ఏప్రిల్ 08,మన సాక్షి:**




కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అడ్డుకునేందుకు ప్రజలను సిద్ధం చేసే బాధ్యత మన మీద ఉందని సూర్యాపేట జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మల్లు స్వరాజ్యం స్మారక భవనంలో సిపిఎం పార్టీ శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయకుండా,ఎరువులను సకాలంలో అందించకుండా అమలు చేస్తానన్న గ్యారంటీలు అమలు చేయకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను దగా చేస్తున్నట్లు ఆరోపించారు. పేదరికం లేకుండా కేరళ రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టిన అక్కడి కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించడం అనాగరికమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటీ సభ్యులు పులుసుసత్యం, బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్ రెడ్డి, మండల కార్యదర్శి వజ్జ శ్రీనివాస్, జి ఉప్పలయ్య, నాగారం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి, శిగ వెంకన్న, ఐలయ్య సరోజన లక్ష్మీ వెంకటేశ్వర్లు అబ్బులు సైదులు ఎల్లయ్య ముత్తయ్య . శిగ శ్రీనివాస్ గౌడ్, పాల్గొన్నారు.

# ఫీజులు కట్టకపోతే పరీక్షలు రాయనివ్వం..!

**గోదావరిఖని,ఏప్రిల్ 08,మన సాక్షి:**

- విద్యాశాఖ అధికారుల ఆదేశాలు బేఖాతర్
- ప్రైవేట్ యాజమాన్యాల తీరుపై ఆగ్రహం
- ఆవేదన వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు

ఫీజులు కడితేనే పరీక్షకు అనుమతి.. లేకుంటే పరీక్ష రాయనివ్వం అంటూ పలు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయి. నగరంలోని పలు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఫీజుల పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారు. ఫీజులు కట్టని విద్యార్థులను ఆఫీస్ కార్యాలయం ఎదుట నిలబెట్టి ఫీజు కడితేనే మీకు పరీక్షలు పెడతాం అంటూ ఖరాఖండిగా చెప్తున్నాయి. ఫీజుల విషయంలో విద్యార్థులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అయినా కూడా ఇవేమీ పట్టించుకోకుండా అధికారుల ఆదేశాలను తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. అధికారులతో తమకేం పనిలేదని ఫీజు కడితేనే పరీక్షలు రాయనిస్తామని బాహాటంగా చెబుతున్నారు.

**మనోభావాలు దెబ్బతింటే..:**

పాఠశాలల్లో తోటి విద్యార్థులు ఫీజు చెల్లించి పరీక్షలు రాస్తుంటే, ఫీజు చెల్లించని విద్యార్థులను కార్యాలయం వద్దకు పిలిచి మందలించడంతో విద్యార్థుల మనోభావాలు దెబ్బతిని అఘాయిత్యానికి పాల్పడితే బాధ్యులు ఎవరని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. ఫీజుల విషయంలో విద్యార్థులను అడగవద్దని ఖచ్చితమైన నిబంధన ఉన్నాయి. నిబంధనలు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్న పాఠశాలల వైఖరి పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల ఆదేశాలు బేఖాతర్:**

పరీక్షల సమయంలో ఫీజుల విషయంలో విద్యార్థులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి ఘటనలు జరగకుండా ముందస్తుగానే ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు ఆదేశాలు ముందుగానే జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. అయినా కూడా పలు పాఠశాల యాజమాన్యాలు అధికారుల ఆదేశాలు పాటించకుండా ఫీజులు కట్టాల్సిందేనని విద్యార్థులను ఒత్తిడి చేస్తున్నారు.

**కనిపించని నోటీస్ బోర్డ్:**

పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల నుండి వసూలు చేసే ఫీజుల వివరాలను నోటీస్ బోర్డ్ లో పెట్టాలని నిబంధనలు ఉన్నాయి. పలు పాఠశాలలో నిబంధనలు పాటించకుండా తమ ఇష్టానుసారంగా ఫీజులు వసూలు

చేస్తూ తల్లిదండ్రులను ఆర్థిక దోపిడికి గురి చేస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే యూనిఫామ్ పుస్తకాలు నోట్ బుక్స్ అంటూ పలు రకాల పేరుతో ముక్కు పిండి వసూలు చేసిన యాజమాన్యాలు ఇప్పుడు పరీక్షల పేరుతో ఇబ్బందులు గురి చేస్తున్నారని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చొరవ తీసుకొని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు తల్లితండ్రులు కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**గుర్రంపోడు, ఏప్రిల్ 08, మన సాక్షి:**



నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహశీల్దార్ ఎన్. కరుణశ్రీ బుధవారం ఘనంగా ప్రారంభించారు. గుర్రంపోడు మండల కేంద్రంతో పాటు పిట్టలగూడెం, జిన్నాయి చింత, చామలోనిబావి గ్రామాల్లో పీఏసీఎస్ , ఎన్ఏసీఎంఎస్ఏ, ఏకేపీల ఆధ్వర్యంలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఎన్. కరుణశ్రీ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. ధాన్యం తరలించే రైతులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడు సర్పంచ్ జాల యాదయ్య, పిట్టలగూడెం సర్పంచ్ సూదిని సునిత జగదీశ్వర్ రెడ్డి, జిన్నాయిచింత సర్పంచ్ వండ్లమాల పుష్పలత యాదయ్య, చామలోనిబావి సర్పంచ్ చెవ్వ రమేష్,తానేదారిపల్లి సర్పంచ్ యాదమ్మ మధు,కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య, పర్చస్ ఇంచార్జీ శివకుమార్, మానిటరింగ్ అధికారి శరత్ కుమార్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ చనమల్ల యాధవరెడ్డి, సీఈఓ సాయి కుమార్, సెంటర్ ఇంచార్జ్ శంకర్, సీపీఐ మండల కార్యదర్శి రేపాక లక్ష్మీపతి, దేవాలయ చైర్మన్ జాల పెద్ద సత్తయ్య, ,షేక్ మధార్ షా, మేడి వెంకన్న,ఈశ్వర్,తగుళ్ల వెంకటయ్య, తగుళ్ల యాదయ్య, షేక్ సైదులు,షేక్ అమీర్, జాల నర్సింహ్మ, వంగూరు రవి పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్ పై దాడి చేసిన వారిపై కేసు నమోదు

**కంగ్టి, ఏప్రిల్ 08,మన సాక్షి :**



అంగన్వాడీ టీచర్ ను బలవంతంగా చెట్టుకు కట్టేసి వేధించిన ఐదుగురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ దుర్గారెడ్డి బుధవారం తెలిపారు. కంగ్టి మండల రాసోల్ గ్రామంలో మంగళవారం విధులు నిర్వహిస్తున్న అంగన్వాడి టీచర్ వసంత కుమారిని, గ్రామానికి చెందిన అవుటి బండేప్ప, కోటగిరి రాములు, భూతాల వైద్యనాథ్, అవుటే సాయవ్వ, చాకలి బాలమణి,ఆమె వద్దకు వచ్చారు. నీ భర్త ప్రభాకర్ గత కొన్నాళ్ల కిందట మావద్ద హెచ్బిఎన్ ఫైనల్స్ పేరుతో డబ్బులు తీసుకొని మోసం చేశారని ఆగ్రహించారు. స్థానికంగా చెట్టుకు కట్టేసి, బూతు మాటలు తిడుతూ భయభ్రాంతులకు గురి చేశారని, వీరిపై తగిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని బాధితురాలు అంగన్వాడి టీచర్ వసంతకుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# 10న నియోజకవర్గానికి రెండవ దశ జలాలు

**తుంగతుర్తి,ఏప్రిల్ 08, మన సాక్షి:**

తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని పలు మండలాలకు శ్రీరామ్ సాగర్ జలాలు రెండవ దశ విడుదల చేయడం జరుగుతుందన్నారు. నీటిపారుదల ఇంజనీరింగ్ శాఖ అధికారులు మాట్లాడుతూ సాగునీటిని విడుదల చేస్తామని తెలిపారు రైతులు ఎలాంటి అనుమానాలు పెట్టుకోకుండా సాగునీటిని సక్రమంగా పొదుపుగా వాడుకొని మీ పంట పొలాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈనెల ఇది లాస్ట్ వారబందిగా నీటిని వారం రోజులపాటు అధికంగా వదులుతామని నీటిపారుదల అధికారులు మన సాక్షి ప్రతినిధితో మాట్లాడుతూ తెలిపారు. గత కొన్ని రోజుల నుండి కొంతమంది ప్రతిపక్షాలు తాగునీరు రావని వారే కల్పించుకొని నిరసన తెలిపి రాద్ధాంతం చేస్తున్నారని ఇప్పుడు అలాంటిది ఏమీ లేదని అధికారులతో పాటు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి ఇంకా వారం రోజుల గడువును పెంచడం జరిగిందన్నారు.కావున రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరును జాగ్రత్తగా వాడుకోవాలని తెలిపారు.

# చౌటుప్పల్‌లో విద్యుత్ ఆర్టిజన్ల సమ్మె

**చౌటుప్పల్, ఏప్రిల్ 08,మన సాక్షి:**



చౌటుప్పల్ మండల కేంద్రంలో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టివిఎయిజెఎసి) పిలుపు మేరకు ఆర్టిజన్ కార్మికులు బుధవారం నుండి దృఢ సంకల్పంతో సమ్మెలోకి దిగారు. పలుమార్లు ధర్నాలు,విన్నపాలు చేసినప్పటికీ యాజమాన్యం ఎలాంటి సానుకూల స్పందన చూపకుండా నిర్లక్ష్యంగా, మొండి వైఖరితో వ్యవహరించడంతో ఆర్టిజన్ కార్మికులందరూ ఆగ్రహంతో సమ్మెలోకి దిగారు. చౌటుప్పల్ డివిజన్‌లో జాక్ చైర్మన్ ఎస్.విజయ్ కన్వీనర్ ఈ.పవన్ కుమార్ ల నాయకత్వంలో ఆర్టిజన్ కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను గట్టిగా చాటుకున్నారు. ఆర్టిజన్‌లందరికీ వెంటనే రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా ఏపీయస్ యిబి రూల్స్ అమలు చేయాలనీ,ఆర్టిజన్‌లుగా గుర్తించని 136 మంది సొసైటీ ఉద్యోగులను తక్షణమే ఆర్టిజన్‌లుగా గుర్తించాలని,ఎన్నో సంవత్సరాలుగా సేవలందిస్తున్న ప్రైవేట్ బిల్ కలెక్టర్లు, పిసిఏలు, కంప్యూటర్ ఆపరేటర్లు పిఎఎ లు, ఎస్పిఎం లో పనిచేస్తున్న కార్మికులను ఆలస్యం లేకుండా ఆర్టిజన్‌లుగా గుర్తించాలని ప్రధాన డిమాండ్లతో తెలంగాణ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఆర్టిజన్ కార్మికులు ఈ సమ్మెలో పాల్గొంటూ,తమకు న్యాయపరంగా రావలసిన హక్కుల కోసం ఎలాంటి రాజీ లేకుండా పోరాటం కొనసాగిస్తున్నారు.కార్యక్రమంలో చౌటుప్పల్ డివిజన్‌కు చెందిన ఆర్టిజన్ కార్మికులు వెంకటేశ్వర్, మహేష్,వెంకన్న, శ్రీనివాసు, లక్ష్మయ్య,అర్షద్ బేగ్ ,అస్లాం అంజయ్య, ధనుంజయ్,దేవేందర్, శ్రీనివాస్,రమేష్,మహేష్,విజయ్,కృష్ణవేణి,తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.

# ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలి

**వేములపల్లి, ఏప్రిల్ 08, మన సాక్షి:**



రైతులు ఐకెపి కేంద్రానికి ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని తహసిల్దార్ హేమలత అన్నారు. బుధవారం వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్ గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ పిల్లల సందీప్, లక్ష్మీదేవిగూడెం సర్పంచ్ ఎలికంటి భరత్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రైతులు దళారులు నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం రైతులకు ఏ రకం ధాన్యానికి 2389 రూపాయలు, సాధారణ ధాన్యం రకానికి 2369 రూపాయలు అందించి కొనుగోలు చేస్తుందన్నారు. రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రం సాఫీగా జరిగేటట్లు రైతులు సహకరించాలని కోరారు.రైతులు ధాన్యాన్ని తీసుకు వచ్చేటప్పుడు తేమ శాతం 17 కంటే ఎక్కువగా ఉండేటట్టు చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిపిఎం సోమయ్య, ఎపిఎం జానకి, ఆర్ఐ మహేందర్ రెడ్డి,ఏఈఓ రమేష్, సీసీ గోపి,ఉప సర్పంచ్లు శాలెం రాజు, గంట స్వాతి నరసయ్య, రాష్ట్ర ఐఎన్ టియుసి ఆర్గనైజింగ్ కార్యదర్శి బంటు చొక్కాయ్య గౌడ్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు,ఐకెపి నిర్వాహకులు కుంచం నాగమణి, హమాలి సంఘం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# పెళ్లి మొక్కు చెల్లించేందుకు వెళ్లి దుర్మరణం

**మేళ్లచెరువు,ఏప్రిల్ 08,మన సాక్షి:**





పెళ్లి మొక్కు చెల్లించేందుకు వెళ్లి సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు కు చెందిన ఇద్దరు వ్యక్తులు రోడ్డు ప్రమాదంలో విగత జీవులుగా మారిపోయారు.మేళ్లచెరువు గ్రామానికి చెందిన యాదవ కుంటుంబాలు తమ బంధువుల అబ్బాయికి పెళ్లి కుదిరి ఈ నెల 8 న (మంగళవారం)పెళ్లి జరగాల్సి ఉంది. పెళ్లి మొక్కు చెల్లించేందుకు 20 మంది కుటుంబ సభ్యులు బొలేరో లో 7న(సోమవారం) ఏచర్ల ముత్యాలమ్మ గుడికి వెళ్లి అక్కడ మొక్కు తీర్చుకున్నారు.అక్కడి నుండి అర్ధరాత్రి బయల్దేరి దురాజ్ పల్లి లింగమంతుల గట్టుకు వస్తుండగా వెనుక నుండి వస్తున్న డిసిఎం బొలేరోను బలంగా ఢీకొట్టడంతో బొలేరో ఫల్టీ కొట్టంది. అందులో ఉన్న జనిగె సతీష్(25) స్పాట్ లో మృతి చెందగా,జనిగె నర్సింహారావు(36) తలకు తీవ్రగాయాలు అయ్యాయి.అతనిని హైదరాబాద్ హాస్పిటల్ కు తరలిస్తుంగా చనిపోయాడు. మిగిలిన వారికి గాయాలయ్యాయి. నర్సింహారావు మేనల్లుడు శ్రీకాంత్ పెళ్లికి మొక్కు చెల్లించేందుకు వెళ్లి ఇలా రోడ్డు ప్రమాదం లో మృతి చెందడంతో వారి కుటుంబాలలో విషాదం నెలకొన్నది.సతీష్ వ్యవసాయం చేసుకుంటుండగా, నర్సింహారావు మఠంపల్లిలోని ఓ పరిశ్రమకు చెందిన ప్రైవేటు స్కూల్ లో టీచర్ గా పని చేస్తున్నాడు.

# ఉద్యమకారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

**తుంగతుర్తి,ఏప్రిల్ 08, మన సాక్షి:**



తుంగతుర్తి మండలంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మలిదశ తెలంగాణ ఉద్యమకారులు దుగ్యాల రవీంద ర్రావు బుధవారం మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో పది సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి మాకు 20 వేల పెన్షన్ 250 గజాల భూమి ఉచిత ఆరోగ్యశ్రీ కార్డులు ఇందిరమ్మ ఇల్లును ఇస్తామని చెప్పి మరిచిపోయారు.ఎంతోమంది ఉద్యమ నేతలు ఉద్యమంలో మరణించినప్పటికీ ఆనాడు నుండి ఈనాటి వరకు పోరాటం చేసిన ఉద్యమకారులకు నూతన తెలంగాణ గవర్నమెంట్ కాంగ్రెస్ వాగ్దానాలు చేసి ఇంతవరకు ఉద్యమకారులకు ఏమి ఇవ్వకుండా రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ మాకు ఏమీ అవకాశాలు కల్పించకుండా ఉద్యమ నేతలు నేలకు రాలిపోతున్న పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు.అదేవిధంగా ఈ మధ్యకాలంలో పార్లమెంట్లో గాలమెత్తిన ఎమ్మెల్సీ రాములమ్మ విజయశాంతి మాట్లాడిన మాటలు నిజమని ఆమెకు కృతజ్ఞతలు తెలియపరుస్తూ మాకు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మాట ప్రకారం నిలబెట్టుకోవాలని లేనియెడల మేము మరో ఉద్యమంలో నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు జానీ అంజయ్య భగవాన్ పలువురు తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వద్దు

**వెల్దండ,ఏప్రిల్ 08,మన సాక్షి:**



వెల్దండ మండల అందరు పంచాయతీ కార్యదర్శులు, టి. ఏ. లు, ఫీల్డ్ అసిస్టెంట్స్ తో ఎంపీడీవో కృష్ణయ్య వారాంతపు సమీక్షా సమావేశం నిర్వహించి ప్రతి గ్రామంలో 100 మందికి తక్కువ కాకుండా కూలీలకు పని కల్పించాలని,ఎన్. ఎమ్,ఎమ్.ఎస్ అటెండన్స్ 100 శాతం పూర్తి చేయాలని, పని ప్రదేశంలో త్రాగునీరు, నీడ కొరకు టెంట్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలని, ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిలో గృహ ప్రవేశాలు ఎక్కువ మొత్తంలో జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని లక్ష్యానికి అనుగుణంగా పనిచేయాలని, నర్సరీల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని, అన్ని గ్రామాల్లో పారిశుధ్యం, త్రాగునీటి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉండరాదనీ, వేసవిలో తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సమావేశంలో లక్ష్మణ్, ఎంపీఓ, శ్రీ ఈశ్వర్, ఎపిఓ, దేవేందర్, ఈ సి, కుమారి పల్లవి, ఏఈ హౌజింగ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# వంతెన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**వెల్దండ,ఏప్రిల్ 08,మన సాక్షి:**



నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలంలోని గానుగట్టు తండా కొత్తచెరువు వాగుపై రూ. 4.25 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను బుధవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వంతెన నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ వంతెన నిర్మాణంతో గానుగట్టు తండా, ఒంటి గుడిసె తండా, కొత్త కుంట తండా, పోలేపల్లి తదితర గ్రామాల ప్రజలకు ప్రజా ప్రభుత్వంలో రవాణా కష్టాలు తీరనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు భూపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు హరికిషన్ నాయక్, సర్పంచ్ మౌనిక లచ్చిరాం నాయక్, మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయాలనే ఆలోచనను విరమించుకోవాలి



**చింతపల్లి,ఏప్రిల్ 08,మన సాక్షి:**

ఫ్లీజ్ రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయాలనే ఆలోచన ను ప్రభుత్వం విరమించుకోవాలని సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డా" చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.బుధవారం దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగేటటువంటి ఆందోళన కార్యక్రమాలలో భాగంగా దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి కి కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను 8,500 కోట్లను తక్షణమే ప్రభుత్వం రిలీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే ఆలోచనను విరమించుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ల 8500 కోట్లు తక్షణమే విడుదల చేసి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థులకు మేలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పున్న వెంకటేష్ నేత, డబ్బే కార్ పెంటోజి, గిరి వెంకటయ్య గౌడ్, ఎమ్మార్పీఎస్ నాయకులు సహదేవ్, బుర్రి వెంకన్న, బొమ్మగాని శివ గౌడ్, చేరిపల్లి జయలక్ష్మి, పున్న భిక్షమయ్య ,భీమ గోని శివ గౌడ్, బొమ్మ శ్రీనివాస్ యాదవ్, లావుడియా భాష నాయక్, జిల్లా రాములు, యాదయ్య చారి, లలిత, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# నూతన బోరు మోటర్ ఏర్పాటు

**ఊర్కొండ,ఏప్రిల్ 08,మన సాక్షి**



మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామంలో ప్రజా అవసరాల దృష్ట ప్రజలకు నీటి వసతిని కల్పించాలని గ్రామంలో నీటి సమస్యను తెలుసుకున్న నర్సంపల్లి సర్పంచ్ శైలజశ్రీశైలం ఆధ్వర్యంలో కొత్త బోర్ మోటార్ ను కొనుగోలు చేశారు. నూతనంగా కొనుగోలు చేసిన మోటార్‌ను బుధవారం అమర్చారు. తాము కోరగానే సమస్యను పరిష్కరించిన సర్పంచ్ కి గ్రామవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ,వార్డు మెంబర్స్ చెదురుపల్లి విజయ్ కుమార్ రామ సీనియర్ నాయకులు వీరెడ్డీ వెంకట్ రెడ్డి తిరుపతి రెడ్డి, రేషన్ డీలర్ చెదురుపల్లి నరసింహ,శేఖర్ రెడ్డి, వెంకటరెడ్డి, లింగారెడ్డి, రామ్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రఘు మారెడ్డి, సీతమ్మ , ఉపాధి మేటి లావణ్య, గ్రామస్తులు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్..సొత్తు రికవరీ..!

**చౌటుప్పల్, ఏప్రిల్ 08,మన సాక్షి:**

చౌటుప్పల్ మండలం కేంద్రంలో ఫిబ్రవరి 21 తేదీన ఉదయం సుమారు 11:00 గంటల సమయంలో లింగంపల్లి నర్సింహా చౌటుప్పల్ టౌన్ లో ఉన్న తన ఇంటికి తాళం వేసి,భార్య లక్ష్మితో కలిసి హయత్ నగర్‌లోని చైతన్య జూనియర్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న కుమార్తె శ్రీతికను చూడడానికి వెళ్లారు.అదే రోజు రాత్రి సుమారు 22:50 గంటలకు తిరిగి ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళం పగలగొట్టి ఉండటం గమనించారు.ఇంట్లోకి వెళ్లి చూడగా అల్మారాలోని బట్టలు చెల్లా చెదురుగా పడివుండి,అల్మారా తలుపు తెరిచి ఉండటంతో అల్మారాలో ఉంచిన 14 లక్షల 20 వేల నగదు కనిపించక పోవడంతో గుర్తు తెలియని దొంగలు దొంగిలించినట్లు గుర్తించి చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.దీనిపై సిఆర్ 89/2026 యు/ఎస్ 331(4),305 బిఎన్ఎస్ కింద కేసు నమోదు చేయడం జరిగింది.యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్,అడిషినల్ ఎస్పీ లక్ష్మీనారాయణ ల ఆదేశాల మేరకు



చౌటుప్పల్ డీఎస్పీ పి.మధుసూదన్ రెడ్డి సూచనలతో ఇన్స్పెక్టర్ చౌటుప్పల్ జి.మన్మధ కుమార్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ డి.ప్రవీణ్‌బాబు, ఎస్సై కనకటి యాదగిరి,సిసిఎస్ ఎస్సై వనం సైదులు,బి.కుమార స్వామి పోలీస్ సిబ్బంది నర్సిరెడ్డి మల్లాం సందీప్, భారద్వాజ్,ఊడుగు సైదులు,సిసిఎస్ సిబ్బంది శ్రీనివాసన్,బాలస్వామి, మహేశ్, సీతారాం,అశోక్,శ్రీకాంత్, సైదులు,సైదులు,గోపాల్,మహేశ్,ఉదయ్,విజేందర్,మొహమ్మద్,నవీన్,వెంకటేష్ హెచ్ జి 890 కలిసి విచారణ చేపట్టారు.నిందితుడిని ధర్మోజీగూడెం స్టేజి వద్ద అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది.బుధవారం విలేకరుల సమావేశంలో నిందితుడి వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం మిథిన్ సన్ రిచర్డ్ అలియాస్ వంశి క్రిష్ణ తండ్రి జోసెఫ్ వయస్సు 43 సంవత్సరాలు స్వస్థలం నలంద నగర్, వేటపాలెం,గుంటూరు జిల్లా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాడిగా గుర్తించారు. నిందితుడి వద్ద హ్యుందాయ్ కారు,7 లక్షల నగదు, రెండు స్మార్ట్ ఫోన్లు,ల్యాప్ ట్యాప్,బ్యాంక్ ఖాతాలో జమ చేసిన 2,28,000 నగదు,కానన్ కెమెరా,బ్యాటరీ లెన్స్ ఇఓఎస్ రెబెల్ జె6,75-300 ఎంఎం జూమ్ లెన్స్‌తో,అదనపు ఛార్జర్ బ్యాటరీ,మోటరోలా కీప్యాడ్ ఫోన్ మూడు చిన్న కడ్డీలు శాంసంగ్ స్మార్ట్ మొబైల్ ను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడి గత నేర చరిత్ర బాలానగర్ --02, బేగంబజార్ --01, బేగంపేట్ 01,చైతన్యపురి -- 02,చిక్కడపల్లి --03 కేసులలో నిందితుడిగా ఉన్నాడని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిందితుడిని పట్టుకున్న స్పెషల్ టీం ని ప్రశంసించి సీఐ,ఎస్ఐ,సిబ్బందికి డిఎస్పి మధుసూదన్ రెడ్డి రివార్డులు అందజేశారు.

# సింగరేణిలో మెడికల్ బోర్డు రద్దు చేసే కుట్ర

**గోదావరిఖని,ఏప్రిల్ 08,మన సాక్షి:**

సింగరేణి సంస్థలో మెడికల్ బోర్డు రద్దు చేసే కుట్ర చేస్తున్నారని మాజీ మంత్రి, టీబీజీకేఎస్ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిలో మెడికల్ బోర్డు తీసివేసేందుకు కుట్రలు చేస్తుందన్నారు. తెలంగాణ శాసనసభలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఇచ్చిన స్టేట్మెంట్ సాక్ష్యమన్నారు. సింగరేణిలో ఉపాధి అవకాశాలు లేకుండా, కార్మికులను తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు ఎన్నికలకు ముందు సింగరేణి కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు పట్టించుకోవడం లేదన్నారు. గతంలో చంద్రబాబు హయాంలో గోల్డెన్ షేక్ హ్యాండ్, అప్పటి కాంగ్రెస్ డిస్మిస్ కార్మికుల పేర వేలాది మంది సింగరేణి కార్మికులను తొలగించారని తెలిపారు. స్వరాష్ట్రంలో సంస్థను బాగు చేయాలని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డిపెండెంట్ ఎంప్లాయ్మెంట్ వారసత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత కేసీఆర్ దే అని అన్నారు. కారుణ్య నియామకాలు పునర్ధించామని, నెలకు మూడుసార్లు మెడికల్ బోర్డు నిర్వహించి అర్హులైన వారికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. మెడికల్ బోర్డు కు దరఖాస్తు పెట్టుకున్న ఎంతోమంది నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. టీబీజీకేఎస్ కార్మికుల పక్షాన ఉండి ఉద్యమిస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోరుకకంటి చందర్, మిరియాల రాజిరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ..!

**చివ్వెంల,ఏప్రిల్ 08,మన సాక్షి:**

మంగళవారం రాత్రి సమయంలో చివ్వెంల మండల పరిధి జాతీయ రహదారి 65 పై సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ నియోజకవర్గం మేళ్లచెరువు మండలా వాస్తవ్యులు జనిగ నరసింహారావుకు చెందిన కుటుంబ సభ్యులు,దగ్గరి బంధువులు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మరణించగా పదిమందికి స్వల్ప గాయాలయ్యాయి.దేవుడికి మొక్కులు చెల్లించడానికి దురాజ్పల్లి సమీపంలో ఉన్న పెద్దగట్టు లింగమంతుల స్వామి వద్దకు వెళుతుండగా ఏచర్ల ముత్యాలమ్మ తల్లి గుడి వద్ద కొబ్బరికాయ కొట్టడానికి ఆగి మళ్ళీ తిరిగి పెద్దగట్టు లింగమంతుల స్వామి దగ్గరికి బయలుదేరుతుండగా అర్ధరాత్రి 12గంటల 45 ని



సమయమున బొలెరో నెంబర్ టీఎస్ 29 టి 7150 గల వాహనాన్ని వెనుక నుండి డీసీఎం ఎం.పి 13 జిబి 5716 నెంబర్ గల డీసీఎం అతివేగంగా వచ్చి వెనుక నుండి బలంగా ఢీకొట్టింది అందులో ఉన్న 20 మందిలో 10 మందికి స్వల్ప గాయాలు కాగా జనిగ సతీష్ (25 సం ) జనిగ నరసింహారావు (37సం ) చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందినట్లు సమాచారం మిగిలిన వారు సూర్యాపేట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ప్రమాదం సంభవించడానికి గల కారణాలు నివేదికలను తయారు చేయాలని రోడ్డు సంబంధించిన లోపాలను ఉంటే సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం స్థానికులతో మాట్లాడి రోడ్డు ప్రమాదల పట్ల అవగాహన కల్పించారు ప్రమాదం తీరుపై అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు,డి.ఎస్.పి ప్రసన్నకుమార్,సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ స్థానిక ఏ ఎస్సై రత్నం తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ఆమనగల్లు, ఏప్రిల్ 08,మన సాక్షి :**



ప్రభుత్వ ప్రైవేట్ ఆస్పత్రులు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్ల వంశీచంద్ రెడ్డి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరె డ్డి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు. బుధవారం తలకొండ పల్లి కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆగస్త్య ఆసుపత్రిని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఇరువురు విడివిడిగా ఆసుపత్రిని నిర్వాహకులు డాక్టర్ జంప్లా నాయక్, సర్జన్ మంజుల లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అందరికి వైద్యం అందుబాటులో ఉండే విధంగా ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు కృషి చేయాలని, తక్కువ ధరలలో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ఆస్పత్రి మేనేజ్మెంట్ పాల్గొన్నారు

# బంగారం కోసం వృద్ధురాలి దారుణ హత్య..!

**కుల్కచర్ల, ఏప్రిల్ 08, మన సాక్షి:**




వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని చోటు చేసుకున్న అమానుష ఘటన కలకలం రేపింది. కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్లికిచర్ల గ్రామంలో బంగారు నగల కోసం వృద్ధురాలిని దారుణ హత్య చేసి, అనంతరం సాక్షాలను మాయం చేయడానికి శవాన్ని తగలబెట్టిన దారుణ సంఘటన బయటపడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బండ వెల్కిచర్ల గ్రామానికి చెందిన వెంకటమ్మ (60) అనే వృద్ధురాలు ఒంటరిగా జీవనం కొనసాగిస్తుంది. ఆమె వద్ద ఉన్న బంగారు నగలపై కన్నేసిన ఇరుగుపొరుగువారు ముందుగా పథకం రచించి ఇదే గ్రామానికి చెందిన మంజుల ఆమె భర్త బీరప్ప అరుణ్ కలిసి ఈ దారుణానికి పాల్పడ్డారని పోలీసులు వెల్లడించారు. ముందస్తుగానే ప్లాన్ చేసిన ఈ నేరంలో భాగంగా వెంకటమ్మ ఒంటరిగా ఉన్న సమయంలో చున్నీతో గొంతు నుదిమి హతమార్చారు. హత్య అనంతరం నిందితులు తమ నేరని కప్పిపుచ్చుటకు తీవ్రంగా ప్రయత్నించారు. శవాన్ని తిరుమలపూర్ అటవీ ప్రాంతం పాండవుల బండ దగ్గరకు



తీసుకువెళ్లి పెట్రోల్ పోసి నిప్పు అంటించడం జరిగింది. శవాన్ని పూర్తిగా కాల్చి సాక్షాలు మాయం చేయాలనే ఉద్దేశంతో ఈ చర్యకు పాల్పడ్డారు. అనంతరం ఆభరణాలను మరియు సెల్ ఫోన్ లను కామునిపల్లి గ్రామంలో దాచినట్లు తెలిసింది. ఏప్రిల్ 8 2026 నాడు నిందితురాలు చీపిరి మంజులను విచారించగా ఈ నేరాన్ని నేనే చేశానని ఒప్పుకోవడం జరిగింది.. ఈమె ఇచ్చిన సమాచారం ఆధారంగా మిగతా నిందితులను కూడా అదుపులోకి తీసుకొని ముగ్గురు కలిసి ఈ నేరని చేసినట్లు ఒప్పుకున్నారు. మృతురాలి ఆభరణాలు గోల్డ్ నక్లెస్, చెవి సాదా కమ్మలు, 22 బంగారు గుడ్లు, వెండి పట్టీలు, వెండి కడియాలు, రెండు సెల్ ఫోన్ లు,రెండు బైకులను నిందితుల నుండి సామాన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసును త్వరగా ఛేదించినందుకు కుల్కచర్ల స్థానిక స్థానిక ఎస్సై రమేష్ కుమార్ ను మరియు పోలీస్ బృందంను పరిగి డిఎస్పి శ్రీనివాసులు అభినందించారు. పరిగి సర్కిల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి, కుల్కచర్ల స్థానిక ఎస్సై రమేష్ కుమార్,రైటర్ శంకరయ్య, సి సి టి ఎస్ ఎస్ రాఘవేందర్, బీసీలు భూపాల్ రెడ్డి, శివ, గోపాల్,మొగులయ్య సేవలను అభినందించడం జరిగింది.

# యువతే దేశ భవిష్యత్‌కి బలమైన పునాది..!



**నల్లగొండ, ఏప్రిల్ 08, మన సాక్షి:**

నాగార్జున గవర్నమెంట్ కాలేజీలో "స్టూడెంట్ జీ-20 సమ్మిట్ 2026" " వికసిత్ భారత్ 2047" లక్ష్యాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.ఈ సందర్భంగా మాట్లాడిన నిర్వాహకులు, భారతదేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడంలో యువత పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. " వికసిత్ భారత్ 2047" లక్ష్యాలను సాధించాలంటే విద్య, ఆరోగ్యం, సాంకేతిక అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో సమగ్ర పురోగతి అవసరమని వివరించారు.అలాగే "స్టూడెంట్ జి-20 సమ్మిట్" ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, అంతర్జాతీయ అవగాహన, సామాజిక బాధ్యత పెంపొందుతాయని తెలిపారు. గ్లోబల్ అంశాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో సమర్థ నాయకులుగా ఎదగగలరని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నాగార్జున గవర్నమెంట్ కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్లు, అధ్యాపకులు మరియు జీ-20 స్టూడెంట్స్ చురుకుగా పాల్గొన్నారు.విద్యార్థులు వివిధ అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ కార్యక్రమాన్ని మరింత చైతన్యవంతం చేశారు.ఈ కార్యక్రమాన్ని ప్రాజెక్ట్ లీడర్ నితిన్ ఆధ్వర్యంలో సాయినాథ్, తరుణ్, జాస్మిన్, తేజస్విని, వరప్రసాద్, శంకర్ తదితర విద్యార్థులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడమే కాకుండా, సమాజంపై బాధ్యతను పెంచుతాయని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన వారందరినీ అభినందించారు.మొత్తంగా, ఈ కార్యక్రమం యువతలో జాతీయ అభివృద్ధి పట్ల చైతన్యాన్ని పెంచడంలో ఒక కీలక మైలురాయిగా నిలిచింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ నర్సింగ్ కోటయ్య,

# చిన్నారులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలి



**చింతపల్లి,ఏప్రిల్ 08,మన సాక్షి:**

చిన్నారులకు రోగ నిరోధక శక్తి టీకాలు తప్పనిసరిగా వేయించాలని డాక్టర్ ఈశ్వర్ పేర్కొన్నారు. చింతపల్లి మండల పరిధిలోని వీటి నగర్ పి హెచ్ సి సబ్ సెంటర్లో బుధవారం చిన్నారులకు రోగ నిరోధక శక్తి టీకాలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఈశ్వర్ మాట్లాడుతూ వేసవి సమీపిస్తున్న దృశ్యం చిన్నారుల పట్ల ఎంతో శ్రద్ధ వహించాలన్నారు. ప్రజలు అందుబాటులో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సభ్యులు పంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మ, ఏఎన్ఎం అంగిరేకుల సరిత, ఆశ వర్కర్ బి,రాధిక తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చేతిపంపుల మరమ్మతులు

**నర్సింహులపేట,ఏప్రిల్ 08,మన సాక్షి:**



నర్సింహులపేట మండలంలోని మామిడి తోట బజార్, ఎర్రల చ్చయ్య గూడెం క్రాస్ రోడ్ వద్ద చేతిపంపులను బుధవారం రోజున సర్పంచ్ పెదమాముల యాకయ్య ఆధ్వర్యంలో మరమ్మతు చేశారు. అనంతరం సర్పంచ్ యాకయ్య మాట్లాడుతూ వేసవికాలంలో నీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని, నీటికీ కొరత ఉండకూడదని మరమ్మతు చేసినట్లు తెలిపారు. చేతిపంపులను మరమ్మత్తు చేయడంతో స్థానిక ప్రజలు, బాటసారులు హర్షం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో బోరింగ్ మెకానిక్ ఎర్ర నర్సయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన కంకణాల వెంకటరెడ్డి



**చింతపల్లి,ఏప్రిల్ 08,మన సాక్షి:**

చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల గ్రామానికి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కాశగోని యాదగిరి నూతన గృహప్రవేశానికి బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి, నాంపల్లి మండల మాజీ ఎంపీపీ ఏడ దొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి చింతపల్లి మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ ,ముఖ్య అతిథులుగా హాజరై వారి కుటుంబాన్ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట స్థానిక సర్పంచ్ కాశగోని వెంకటయ్య,మాజీ సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అంగిరేకుల గోవర్ధన్, మాసభాస్కర్, మద్దెల కృష్ణ గౌడ్, లగ్గోని యాదయ్య ,అండే కార్ అశోక్ , అంకం శ్రీనివాస్ ,డాక్టర్ పొట్ట బత్తుల విజయ్ కుమార్, పుప్పాల వెంకటేశ్వర్లు, పూల యాదయ్య, మల్లోజు జగన్, ముద్దం జోగయ్య గౌడ్ , కంకణాల రాజశేఖర్ రెడ్డి, బాదేపల్లి కోటి, ఘనగోని అశోక్ యాదవ్, మల్లోజ్ గోపి, పోలేపల్లి నరేష్, శేఖర్ గౌడ్, జంగయ్య, బాదేపల్లి లాలు, వీరితోపాటు, కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లి-1 టౌన్ ఎస్సైగా చంద్రశేఖర్ బాధ్యతలు

**రామసముద్రం ఏప్రిల్ 08,మన సాక్షి:**



మదనపల్లి 1టౌన్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా చంద్రశేఖర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.స్టేషన్ సిబ్బంది ఆయనకు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎస్సై చంద్రశేఖర్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నేను రామసముద్రం, వాయల్పాడు పోలిస్ స్టేషన్ లలో పనిచేశానని, తన పరిధిలో శాంతిభద్రతలను కాపాడటమే తన ప్రధాన లక్ష్యమని,అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడి పట్ల గౌరవంగా వ్యవహరిస్తామని, ప్రజలు ఎటువంటి భయం లేకుండా తమ సమస్యలను తమ దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, పిల్లల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, నేరాలు జరగకుండా నివారణ చర్యలను పటిష్టం చేస్తామని పేర్కొన్నారు. స్టేషన్ పరిధిలోని సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సైకి అభినందనలు తెలియజేశారు.

# సిపిఐ ఇంటింటికి సిపిఐ అనే నినాదంతో..!

**మిర్యాలగూడ, ఏప్రిల్ 08, మన సాక్షి:**



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఇంటింటికి సిపిఐ అనే నినాదంతో ఉద్యమాలకు పోరాటాలకు చేయూతగా అందరూ ఆదరించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు.భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకొని దేశాన్ని మతోన్మాద కార్పొరేట్ కబంధహస్తాల నుండి విముక్తి చేసి సమ సమాజం స్థాపనకై రాజీలేని పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అన్నారు కార్మిక రైతు మహిళా విద్యార్థి యువజన తదితర ప్రజా సంఘాలు నిర్మించి వెట్టి చాకిరి విముక్తి కార్మికులను కర్షకులను దోపిడి నుండి విముక్తి చేయడానికి పోరాటాలు చేస్తున్న పార్టీ సిపిఐ నిరంకుశ నిజామును గద్దదించడానికి సాగిన మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో 3000 గ్రామాలను విముక్తి 10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనమైన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది అని వారన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య,గ్రామ కార్యదర్శి గువ్వల మట్టయ్య,దేవరకొండ చంద్రమౌళి,చిలకల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం





**- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్లగొండ,ఏప్రిల్ 08,మన సాక్షి:**

ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా బుధవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్కలో కోటి 91 లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో రోగుల సంఖ్య విపరీతంగా పెరిగి పోవడాన్ని దృష్టిలో ఉంచుకొని మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వ నిధులతో పాటు, ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 50 లక్షల రూపాయల వ్యయంతో అవసరమైన మౌలిక సదుపాయాలు, డాక్టర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మాన్యం చెల్క యు పిహెచ్ సి కి నూతన భవనాన్ని నిర్మించడమే కాకుండా, అవసరమైన మెడికల్ సామాగ్రిని ఏర్పాటు చేయడం జరిగిందని,ఇంకా అవసరమైతే ఎక్కువ ఎక్విప్మెంట్ సమకూరుస్తామన్నారు.చుట్టుపక్కల ప్రజలు ,పెద్దవారు గర్భిణీ స్త్రీలకు, మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అనువుగా ఉంటుందని ఇక్కడే అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేస్తామని, పరీక్షలతో పాటు, అవసరమైతే ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి రిఫర్ చేసే విధంగా వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు.కార్పొరేటర్లు వివిధ రకాల జబ్బులతో బాధపడే ప్రజలను గుర్తించి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని చెప్పారు. నల్గొండ కార్పొరేషన్ అయినందున సిసి రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు,మంచి వైద్య సదుపాయాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతీక్ ఫౌండేషన్ , ఎల్వీ ప్రసాద్ సంయుక్త ఆధ్వర్యంలో మూడెకరాల స్థలంలో కంటి ఆసుపత్రిని నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మాన్యం చెల్క తో పాటు, చుట్టుపక్కల వార్డుల ప్రజలకు పట్టణ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సొంతంగా 50 లక్షల రూపాయలను పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇవ్వడం పట్ల ఆమె మంత్రిని అభినందించారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ విద్యతో పాటు, పేద ప్రజలకు వైద్యం అందించేందుకు మంత్రి చర్యలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఆస్పత్రికి అవసరమైతే అదనపు సౌకర్యాలు, మెడికల్ ఎక్విప్మెంట్ కు సహకారం అందించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.చుట్టుపక్కల ప్రజలు మెరుగైన వైద్యాన్ని ఈ ఆస్పత్రి ద్వారా పొందవచ్చని, ఆసుపత్రి డాక్టర్లు,సిబ్బంది ఆవిధంగా పని చేయాలన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడారు.డిప్యూటీ మేయర్ అమీర్ అలీ ,ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ నరసింహారావు నేత, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా టీబి నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, యు పి హెచ్ సి డాక్టర్లు, సిబ్బంది,ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర బస్తి హిందూ సమ్మేళనం

**నల్లగొండ,ఏప్రిల్ 08,మన సాక్షి:**



నల్లగొండ పట్టణం,వెంకటేశ్వర కాలనీలో వెంకటేశ్వర దేవాలయం, పద్మావతి పార్కులో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించామని సమ్మేళన సమితి అధ్యక్షుడు లకుమారపు శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో పూజ్యశ్రీ నారాయణ స్వామీజీ విశిష్ట అతిథి మేడిపల్లి యాదన్ కుమార్ లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కులం ఉన్నప్పటికీ, మనమందరం హిందువులుగా సామాజిక సమరసతతో కలిసి మెలిసి ఉండాలని, మన దేవాలయాలకు, ఏదైనా సమస్య వచ్చినప్పటికీ మనమందరం కలిసికట్టుగా పోరాడాలని, మన హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలని అన్నారు. మహిళా వక్త కల్లెం స్వప్న మాట్లాడుతూ మన వేషధారణ, మన కుటుంబ విలువలను మన పిల్లలకు మన సనాతన ధర్మం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అప్పల ప్రసాద్, గార్లపాటి వెంకటయ్య, ఇటిక్యాల కృష్ణయ్య, నన్నూరి రాంరెడ్డి,నూకల జయపాల్ రెడ్డి,నరేందర్ రావు, గుర్రం వెంకటేశ్వర్లు, మందడి వెంకటరెడ్డి, నాగులపల్లి శ్యాంసుందర్, రమాదేవి, మేడం ప్రాబాకర్,పిల్లి కృష్ణ,నూనె మాధవి, తొగోటి రమేష్,ఆవుల వెంకన్న, సముద్రాల శ్రీనివాస్,బండారు అంజమ్మ,ఇంద్రకంటి ఇంద్రా రెడ్డి, ఊటుకూరి యాదగిరిరెడ్డి, కళారాణి, మల్లేష్,జిగినీ కృష్ణయ్య కాలనీ వాసులు, మహిళలు కుటుంబాలతో కలిసి పాల్గొన్నారు..ఈ సందర్భంగా హనుమాన్ చాలీసా పారాయణం, చిన్నారులచే సాంస్కృతిక ప్రదర్శనలు,కోలాట ప్రదర్శనలు చేయడం జరిగింది.చివరగా ప్రసాద వితరణ జరిగింది.

## అటవీ ప్రాంత సమస్యలు,పర్యాటక రంగ అభివృద్ధి పనుల పై చర్చ



**చింతపల్లి,ఏప్రిల్ 08,మన సాక్షి:**

తెలంగాణ సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అధ్యక్షతన బుధవారం జరిగిన గిరిజన సలహా మండలి టి ఏ సి సమావేశంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని పాలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గంలోని అటవీ ప్రాంత సమస్యలతో పాటు పర్యాటక రంగ అభివృద్ధి పనులపై క్షుణంగా చర్చించారు. చందంపేట మండలంలోని వైజాగ్ కాలనీ ఎకో–టూరిజం ప్రాజెక్టు నాగార్జునసాగర్ వెనుక జలాల తీరాన ఉన్న వైజాగ్ కాలనీ ఎకో–టూరిజం ప్రాజెక్టు పనులు ప్రస్తుతం నిలిచిపోయాయని, వాటిని తక్షణమే పునఃప్రారంభించాలని కోరారు.ఈ ప్రాజెక్టు పూర్తయితే స్థానిక గిరిజన యువతకు ఉపాధి పెరగడమే కాకుండా, దేవరకొండ పర్యాటక హబ్‌గా మారుతుందని మంత్రికి వివరించారు.అటవీ భూముల సమస్యలు దేవరకొండ నియోజకవర్గంలోని అటవీ ప్రాంతాల్లో గిరిజనులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను, ఇతర అటవీ సంబంధిత ఇబ్బందులను కమిటీ దృష్టికి తీసుకెళ్లి, వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. పర్యాటక ప్రాజెక్టుల విస్తరణ దేవరకొండ అటవీ ప్రాంతంలోని సహజ సిద్ధమైన ప్రదేశాలను గుర్తించి, మరిన్ని కొత్త పర్యాటక ప్రాజెక్టులను చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లలు,అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యం,రోగాలు మాకూ.. అభివృద్ధి మీకా:జిఎంఆర్

**- సిఎస్ఆర్ నిధుల తరలింపు పైన ఎమ్మెల్యే ఆగ్రహం**

**పటాన్చెరు, ఏప్రిల్ 08,మన సాక్షి:**

ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని పరిశ్రమల సిఎస్ఆర్ నిధులను స్థానిక అభివృద్ధి పనుల కోసం కేటాయించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ ప్రావిణ్యకు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ..పచ్చటి పొలాలు.. మూడు పంటలు పండే భూములు.. స్వచ్ఛమైన గాలి అందమైన తమ పల్లెల పరిధిలో అభివృద్ధి కోసం నూతన పరిశ్రమలు ఏర్పాటు అయితే తమ గ్రామాలు అభివృద్ధి చెందడంతో పాటు స్థానికంగా ఉపాధి లభిస్తుందన్న కొంగత్త ఆశలతో పటాన్చెరు నియోజకవర్గ ప్రజలు 70వ దశకంలో పరిశ్రమల ఏర్పాటునకు స్వాగతం పలికారు



అన్నారు.పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఇస్నాపూర్, పాశమైలారం, పటాన్చెరు, జిన్నారం మండల పరిధిలోని గడ్డపోతారం,కాజీపల్లి,కిష్టాయపల్లి, బొల్లారం, గుమ్మడిదల మండల పరిధిలోని బొంతపల్లి, గుమ్మడిదల, అమీన్పూర్ మండల పరిధిలోని సుల్తాన్పూర్,గండిగూడెం, దయరా గ్రామాల పరిధిలో వివిధ రంగాలకు చెందిన పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. ప్రధానంగా బల్క్ డ్రగ్స్ పరిశ్రమలతో పాటు కెమికల్స్, మెడిసిన్స్, పెస్టిసైడ్స్ కంపెనీలు ఏర్పాటయ్యాయని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ కాలుష్య పరిస్థితులపై సుప్రీంకోర్టు సైతం జస్టిస్ మిగతా కమిషన్ ఏర్పాటు చేసి..ప్రత్యేక నివేదిక తప్పించుకుంది. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ రంగరాజన్ సైతం స్వయంగా నియోజకవర్గంలో పర్యటించి కాలుష్య పరిస్థితులను తెలుసుకున్నారని పేర్కొన్నారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 2016లో చెన్నైలోని జాతీయ హరిత ట్రిబ్యునల్ కాలుష్య నివారణ అంశంపై కీలక ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.కాలుష్యం మూలంగా వ్యాధులకు గురవుతున్న ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి తో పాటు.. ఇస్నాపూర్ పెద్ద చెరువు, గండిగూడెం, ఆసాని కుంట, కిష్టారెడ్డిపేట చెరువుల పరిధిలో సీవరేజ్ ట్రీట్మెంట్ సైతం ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, దశరథ్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలలో మెనూ తప్పనిసరి అమలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 08, మన సాక్షి :**



నారాయణపేట జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం తప్పనిసరి అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ, బాలుర, ఆనంద నిలయం ( బాలికల) వసతి గృహాల ను తనిఖీ చేశారు. బాలుర వసతి గృహంలో మరుగు దొడ్లను, గదులను, డైనింగ్ హాల్, వసతి గృహ పై కప్పు ను పరిశీలించారు. వంటగది లో సరుకుల నాణ్యతను చూశారు. అక్కడి మెనూ బోర్డును చూసి, మెనూ ప్రకారం టిఫిన్, స్నాక్స్, రాత్రి భోజనం ఇస్తున్నారా అని హాస్టల్ వార్డెన్ ను ప్రశ్నించా రు. ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన మెనూ ను తప్పని సరిగా అమలు చేయాలని ఆదేశించారు. వసతి గృహం లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమీపంలో ఉన్న ఆనంద నిలయాని (బాలికల వసతి గృహం) కి వెళ్ళి పరిసరా లను చూశారు. వంటగది లోకి వెళ్ళి వంట మనుషు లతో మాట్లాడి మెనూ గురించి ఆరా తీశారు. రోజూ ఖచ్చితంగా మెనూ ప్రకారమే పిల్లలకు ఆహారం ఇవ్వాలని స్పష్టం చేశారు.అదనపు మరుగు దొడ్ల కోసం ప్రతిపా దనలు చేసి పంపాలని వార్డెన్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరే షన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, వార్డెన్ నిర్మలా పాల్గొన్నారు.


## విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**అందోలు, ఏప్రిల్ 08, మన సాక్షి:**



తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జోగిపేట డివిజన్ కార్యాలయం ఎదుట ప్రారంభమైన నిరవధిక సమ్మెకు తెలంగాణ ట్రెడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి మద్దతు ప్రకటించారు. బుధవారం సమ్మె శిబిరాన్ని సందర్శించిన ఆయన, కార్మికులతో కలిసి నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మఠం బిక్షపతి మాట్లాడుతూ.. ప్రాణాలకు తెగించి, కుటుంబాలకు దూరంగా ఉంటూ 24 గంటల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా శ్రమిస్తున్న ఆర్టిజన్ కార్మికుల పట్ల ప్రభుత్వం,విద్యుత్ శాఖ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిని వీడాలని డిమాండ్ చేశారు. ఆర్టిజన్ కార్మికులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏపీఎస్ఈబీ రూల్స్ వర్తింపజేయాలని, మీటర్ రీడింగ్, పోల్ టు పోల్, ఎఫ్.ఓ.సి వర్కర్లను విద్యుత్ సంస్థల్లో విలీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యుత్ కార్మికుల హక్కులను కాపాడాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ తరపున కార్మికులకు అండగా నిలబడి ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు రంజిత్, జోగినాథ్, రాజేందర్, సైలు, పవన్, నాగరాజు, మల్లేశం, సుధాకర్, హరికృష్ణ, సురేష్, వసీం, ముక్తార్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గానికి ఘన సన్మానం



**వెల్దండ,ఏప్రిల్ 08,మన సాక్షి:**

కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల కమిటీలను ఎన్నుకున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులుగా యెన్నం భూపతిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా హరి కిషన్ నాయక్ లను నియమించారు.బుధవారం జిల్లా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఈదులపల్లి శ్రీనివాస్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని నాయకులకు కాంగ్రెస్ పార్టీలో జిల్లాస్థాయిలో పదవులు కేటాయించడం మండలానికి గర్వకారణమని, అందుకుగాను ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు, పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రా రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ వెంకటయ్య పుల్లయ్య, ఎండి రషీ ద్,గజినీ శ్రీను లక్ష్మణ్ నాయక్ గోపాల్ రవీందర్ కిషన్, కొమ్ము దశరథం తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్లికి సర్పంచ్ ఆర్థిక చేయూత

**వెల్దండ,ఏప్రిల్ 08,మన సాక్షి :**



మండల పరిధిలోని రాచూరు గ్రామ సర్పంచ్ గున్నెల శ్రీనివాస్ తన ఎన్నికల ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మరోసారి ఆదర్శంగా నిలిచారు. సర్పంచ్ ఎన్నికల సమయంలో విజయం సాధిస్తే గ్రామంలోని ప్రతీ ఆడబిడ్డల పెళ్లికి రూ.10,116 కానుకగా అందజేస్తానని ఇచ్చిన మాటను అమలు చేస్తున్నారు.ఈ క్రమంలో బుధవారం రాచూరు గ్రామానికి చెందిన దుబ్బ రాములు -- సాయమ్మ దంపతుల రెండవ కుమార్తె మమతకు పెళ్లి కానుకగా రూ.10,116లను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్ చేసిన సేవలను అభినందించారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఆడబిడ్డల కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పాటు అందిస్తూ, సమాజంలో మంచి సందేశాన్ని ఇస్తున్నారని పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ సురేష్ రెడ్డి, గంగాధరి రమేష్, గంగాధరి శ్రీనివాస్, మదార్,వెంకోబా,అర్జున్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

**తుర్కపల్లి, ఏప్రిల్ 08, మన సాక్షి:**



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ తెలంగాణ ఉద్యమ నాయకుడు జహంగీర్ ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను శాసనమండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించి అతని సమాధి వద్ద పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జహంగీర్ తన గొంతుకతో ప్రజలను చైతన్య పరచాలని, ఆయన పాటలు ఉద్యమానికి ఊపిరి పోసాయని కొనియాడారు. ప్రజా గాయకుడిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవి ప్రసాద్ ప్రముఖ జర్నలిస్టు విరాహత్ అలీ, మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, మండల సెక్రెటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్ మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, గిద్దె కరుణాకర్ మాజీ కోఆప్షన్ యాకూబ్, నాయకులు భూక్య రవీందర్ నాయక్, గుంటి శ్రీశైలం, షేక్ షాదుల్లా కార్యకర్తలు పాల్గొన్నారు...

## బోనాల పండుగకు పోటెత్తిన భక్తజనం



**కంగ్టి, ఏప్రిల్ 08, మన సాక్షి :-**

కంగ్టి మండల తడ్కల్ లో రేణుక ఎల్లమ్మ తల్లి భారీ ఎత్తున మహిళలు బోనాల తీశారు. బుధవారం బోనాల పండుగ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి కుంకుమార్చన, అభిషేకం, హారతి తదితర పూజలు నిర్వహించారు.గ్రామంలోని ప్రధాన వీధుల గుండా నిర్వహించిన శోభయాత్రలో డప్పు వాయిద్యాలు హోరు, నృత్యాలు ఆకర్షణగా నిలిచాయి. అనంతరం అమ్మవారికి బోనాలు నైవేద్యాలు సమర్పించి ఒడి బియ్యాన్ని పోసి, పాడి పంటలు బాగా పండి పిల్ల పిల్లాపాపలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. గురువారం కుస్తీ పోటీలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.



# ప్రభాస్‌తో ఆదిత్య ధర్ మూవీ

'ధురంధర్ 2' ఘన విజయం తర్వాత దర్శకుడు ఆదిత్య ధర్ పేరు ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించి, రికార్డుల సునామీ సృష్టించడంతో ఆయన తదుపరి ప్రాజెక్ట్‌పై ఆసక్తి మరింత పెరిగింది. తాజా సమాచారం ప్రకారం, ఆదిత్య ధర్ ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుడుతున్నారని తెలుస్తోంది. టాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీలను కలిపి పాన్ ఇండియా స్థాయిలో ఇండియన్ సినిమాను షేక్ చేసేలా ఓ మల్టీస్టారర్‌ను తెరకెక్కించాలనే ఆలోచనలో ఉన్నారట. ఆ చిత్రంలో ప్రభాస్,సూర్య కలిసి నటించబోతున్నారని బాలీవుడ్ సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రాజెక్ట్ హై వోల్టేజ్ మాస్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండబోతోందని టాక్. ఇద్దరు స్టార్ హీరోలు కావడంతో వారి పాత్రలకు సమాన ప్రాధాన్యం ఉండేలా పవర్‌ఫుల్ క్యారెక్టర్స్‌ను రూపొందిస్తున్నారని సమాచారం. కథ కూడా పాన్ ఇండియా రేంజ్‌లో ఉండి, దేశ విదేశాల్లోని పలు ఇంటర్నేషనల్ లొకేషన్స్‌లో షూటింగ్ ఎ÷–లాన్ చేస్తున్నారట. ప్రభాస్‌కు ఉన్న పాన్ ఇండియా మార్కెట్, సూర్యకు ఉన్న నటనా ప్రతిభ ఈ రెండు కలిస్తే బాక్సాఫీస్ వద్ద భారీ సంచలనం ఖాయం అని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లు, ఎమోషనల్ డ్రామా మధ్య మంచి బ్యాలెన్స్ ఉండేలా స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారట. అయితే ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ ఈ వార్తలు సోషల్ మీడియా, సినీ వర్గాల్లో వైరల్ అవుతూ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. ప్రభాస్, సూర్య కాంబినేషన్ నిజమైతే ఇది ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక క్రేజీ ప్రాజెక్ట్‌గా నిలుస్తుందని ఫ్యాన్స్ ఇప్పటికే అంచనాలు పెంచుకుంటున్నారు. ఇక అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందో చూడాలి.

# అవును పెళ్లయ్యింది.... నలుగురు పిల్లలు

విమర్శకులకు నటి త్రిష ఘాటు రిప్లై

కొన్ని రోజులుగా నటి త్రిష పేరు సోషల్ మీడియాలో వైరలవుతోన్న విషయం తెలిసిందే. నటుడు, టీవీకే అధినేత విజయ్‌తో ఆమె రిలేషన్‌లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా త్రిష సినిమాలు మానేస్తున్నారని నటుడు చిత్రా లక్ష్మణన్ ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో చెప్పడం తీవ్ర చర్చకు దారితీసింది. దీనిపై ఆమె తనదైన స్టైల్‌లో కౌంటర్ ఇచ్చారు. ఇన్‌స్టా స్టోరీలో ఈ వ్యాఖ్యలపై పరోక్షంగా స్పందించారు. అవును సినిమాలు మానేశాను. ఒక పెద్ద వ్యాపారవేత్తను పెళ్లి చేసుకొని నలుగురు పిల్లల్ని కన్నాను. మీ ఊహాగానాలకు ఇది సరిపోతుందా?. ఈరోజు మీరు వార్తలు రాసుకోవడానికి ఇది చాలా.. మరేదైనా జోడించమంటారా' అంటూ వ్యంగ్యంగా రాసుకొచ్చారు.. దీంతో ఆమె సినిమాలు మానేయనున్నారంటూ వస్తోన్న వార్తలకు చెక్ పడినట్లైంది. అసలేం జరిగిందంటే.. యూట్యూబ్ వేదికగా ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు చిత్రా లక్ష్మణన్ బదులిచ్చారు. ఇకపై సినిమాల్లో కొనసాగాలని త్రిష అనుకోవడం లేదని.. అవకాశాలనూ అందిపుచ్చుకోవడం లేదన్నారు. దీంతో ఎన్నో ఊహాగానాలు మొదలయ్యాయి. ఆమె పాలిటిక్స్‌పై ఫోకస్ పెట్టనున్నారని వార్తలు వచ్చాయి. తాజా పోస్ట్‌తో వీటికి తనదైన స్టైల్‌లో త్రిష బదులిచ్చారు. ప్రస్తుతం ఆమె సూర్య 'కరుప్పు'(తెలుగులో 'వీరభద్రుడు'), 'విశ్వంభర'లో నటిస్తున్నారు.





# అట్లీ, అల్లు అర్జున్ మూవీ పోస్టర్ విడుదల

అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. 'ఎఎ22ఎక్స్ 6'గా ఇది ప్రచారంలో ఉంది. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను చిత్రబృందం పంచుకుంది. అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం దీని టైటిల్‌ను ప్రకటించనున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని తెలుపుతూ టీమ్ పంచుకున్న పోస్టర్ అందరిలో ఆసక్తి కలిగించింది. సాధారణంగా టైటిల్ ప్రకటన అంటే హీరో లుక్‌కు సంబంధించిన పోస్టర్‌ను పంచుకుంటారు. కానీ టీమ్ మాత్రం జంతువు పంజా ఉన్న పోస్టర్‌ను షేర్ చేసింది. దీంతో ఈ సినిమా థీమ్‌పై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. అట్లీ ఏం ప్లాన్ చేస్తున్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు. పునర్జన్మల కాన్సెప్ట్‌తో ముడిపడి ఉండే సైన్స్‌ఫిక్షన్ మూవీగా ఇది ముస్తాబవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇందులో అల్లు అర్జున్ పాత్ర మూడు కోణాల్లో సాగుతుందని సమాచారం. మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ వినియోగంతో పాటు... విజువల్ ఎఫెక్ట్స్‌కి పెద్దపీట వేస్తూ ఈ సినిమాని భారీస్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఇందులో ముగ్గురు కథానాయికలు ఉన్నట్లు తెలుస్తోంది. వారిలో దీపికా పదుకొణె పేరు ఇప్పటికే ఖరారైంది.



# అనన్య పాండే మూవీ చాంద్ మేరా దిల్

బాలీవుడ్ యువ నటి అనన్యా పాండే, 'కిల్' సినిమాతో మెప్పించిన లక్ష్య జంటగా నటిస్తున్న కొత్త సినిమా 'చాంద్ మేరా దిల్'. ఈ సినిమా మే 22న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. హైదరాబాద్ నేపథ్యంలో రాబోతున్న ఈ టీజర్ చూస్తుంటే.. ఇదొక స్వచ్ఛమైన క్యాంపస్ లవ్ స్టోరీ అని అర్థమవుతోంది. ముఖ్యంగా ఇంజనీరింగ్ కాలేజీలో ఆరవ్, చాందిని అనే ఇద్దరు విద్యార్థుల మధ్య మొదలైన ప్రేమ, ఆ తర్వాత వారి జీవితాల్లో ఎదురైన మలుపులు, బాధాకరమైన సంఘటనలను ఈ సినిమాలో చాలా ఎమోషనల్‌గా చూపించబోతున్నారు. మరో విశేషమేమిటంటే, ఈ సినిమా షూటింగ్ ఎక్కువ భాగం హైదరాబాద్‌లోనే జరిగింది, ఇది తెలుగు ప్రేక్షకులకు సినిమాపై మరింత ఆసక్తిని కలిగిస్తోంది. సచిన్–జిగర్ అందించిన మ్యూజిక్ సినిమాకు పెద్ద ప్లస్ కానుంది. నిజానికి ఈ సినిమా ఏప్రిల్‌లోనే రిలీజ్ కావాల్సి ఉంది, కానీ కొన్ని కారణాల వల్ల వాయిదా వేసి, ఇప్పుడు మే 22న థియేటర్లలోకి తీసుకురాబోతున్నారు.



# చీరకట్టులో సాంప్రదాయంగా కనిపిస్తున్న మానస వారణాసి!

అలాంటి వారిలో ప్రముఖ యంగ్ బ్యూటీ మానస వారణాసి కూడా ఒకరు. ఈ మధ్యకాలంలో తరచూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ చిన్నది..సోషల్ మీడియాలో కొంతమంది హీరోయిన్స్ గ్లామర్ తో ఆకట్టుకుంటే.. మరికొంతమంది సాంప్రదాయంగా కనిపించి మెస్మరైజ్ చేస్తున్నారు. అలాంటి వారిలో ప్రముఖ యంగ్ బ్యూటీ మానస వారణాసి కూడా ఒకరు. ఈ మధ్యకాలంలో తరచూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ చిన్నది.. తాజాగా చీర కట్టులో కనిపించి అభిమానులను మెస్మరైజ్ చేసింది. హెవీ ఎంబ్రాయిడరీ తో డిజైన్ చేసిన గ్రీన్ అండ్ స్కై బ్లూ కలర్ మిక్స్ శారీ కట్టిన ఈమె బ్లౌజ్ పై గోల్డెన్ కలర్ తో హెవీ ఎంబ్రాయిడరీ డిజైన్ చేశారు. ఇక నెక్ ను ఫుల్ ఫిల్ చేయడానికి డైమండ్స్ తో అందంగా డిజైన్ చేసిన నెక్లెస్ ధరించిన ఈమె.. దీనికి మ్యాచింగ్ ఇయర్ రింగ్స్ ధరించి ఆకట్టుకుంది.





# పెద్ది విడుదల జూన్‌కు మారినట్లేనా?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం పెద్ది విడుదల తేదీపై గందరగోళం నెలకొంది. మొదట ఈ సినిమాను ఏప్రిల్ 30న విడుదల చేస్తామని ప్రకటించినప్పటికీ, తాజా పరిణామాలు చూస్తుంటే ఆ తేదీకి రావడం కష్టమేనని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల 'చెన్నై లవ్ స్టోరీ' ఈవెంట్‌లో నిర్మాత ఎస్‌కేఎన్ సినిమా వాయిదా పడే అవకాశాలపై వ్యాఖ్యలు చేయడంతో మెగా అభిమానులు తీవ్రంగా స్పందించారు. ఈ వ్యాఖ్యలపై వివాదం రేగడంతో ఆయన తర్వాత వివరణ ఇచ్చారు. మరోవైపు, 'రాకాస' టీంతో మాట్లాడిన సమయంలో 'సినిమా లేట్ అవ్వదు' అని రామ్ చరణ్ స్వయంగా చెప్పడంతో ఫ్యాన్స్ కాస్త కూల్ అయ్యారు. అయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితులు చూస్తే వాయిదా అనివార్యంగా కనిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది' సినిమా జూన్ నెలలో విడుదలయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం చిత్ర యూనిట్ రెండు తేదీలను పరిశీలిస్తోంది. జూన్ 4 లేదా జూన్ 24. ఈ తేదీల్లో ఏదో ఒకదానిని ఫైనల్ చేయాలని భావిస్తున్నారు. త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ వేగంగా కొనసాగుతోంది. కీలక సన్నివేశాల్లో రామ్ చరణ్ పాల్గొంటూ బిజీగా ఉన్నారు. సినిమాను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు టీమ్ కష్టపడుతోంది. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ముఖ్య పాత్రల్లో శివరాజ్ కుమార్, జగపతిబాబు , అలాగే 'మిర్జాపూర్' ఫేమ్ దివ్యేందు శర్మ కనిపించనున్నారు. సంగీతాన్ని ఏఆర్ రెహమాన్ అందిస్తుండగా, ఇప్పటికే విడుదలైన పాటలు మంచి స్పందన పొందాయి. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమా మీద అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. రిలీజ్ డేట్‌పై క్లారిటీ రాగానే ప్రమోషన్స్‌ను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేలా యూనిట్ ప్లాన్ చేస్తోంది.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.